

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 8, ఏప్రిల్ 2025

16 పేజీలు


## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



16లో..

# గంజాయి మత్తులో యువత చిత్తు





2లో..

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :** తెలిసి తెలియని వయసులో యువకులు గంజాయి కి అలవాటు పడి, గంజాయి మత్తులో ఏమి చేస్తున్నారో తెలియక జీవితాలను అర్ధాంతరంగా పాడు చేసుకుంటున్నారు. విద్యార్థులు,యువకులు, యుక్త వయస్సులో విద్యాబుద్ధులు నేర్చుకొని, ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగం పొంది కన్న తల్లిదండ్రులు మంచి పేరు తెచ్చి ఉన్నత స్థానంలో ఉంటారు అని తల్లిదండ్రులు కలలు కంటూ ఉంటే కొందరు యువత మాత్రం గంజాయి మత్తుకు బానిసై కుటుంబాలను, వారి జీవితాలను రోడ్డుపైకి నెట్టి కేసులపాలై జీవితాలను పాడు చేసుకోవడం తల్లిదండ్రుల గౌరవాన్ని విలువలను దిగజార్చుతున్నారు.కొందరు విద్యార్థులు, యువకులు మత్తుకు బానిసై అఘాయిత్యాలు, దాడులు, ప్రేమ వ్యవహారాలు, తల్లిదండ్రులపై దాడులుచేస్తూ.. కొందరు రోమియో వేషాలువేస్తూ పాఠశాలలో, కళాశాలలో విద్యార్థినిలను వేధిస్తూ, చోరీలకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా ద్విచక్ర వాహనాల్లో త్రిబుల్ రైడింగ్ ఓవర్ స్పీడ్ ..

- విచ్చలవిడిగా గంజాయి క్రయ,విక్రయాలు
- ఇతర జిల్లాల నుండి సరఫరా
- పట్టణాలతో పాటు గ్రామాలకు పాకిన గంజాయి భూతం
- కళాశాల, పాఠశాలల విద్యార్థులే లక్ష్యం
- యువత డబ్బులకై చోరీలు, ఇతరుల పై దాడులు
- మత్తులో డబ్బులకై తల్లిదండ్రులపై దాడులు
- ద్విచక్ర వాహనాలు దొంగతనాలు
- రాత్రిలలో రోడ్ల వెంట అడ్డాలు
- కేసులు నమోదైనా మారని వైనం
- పెడదారి పడుతున్న యువత

# అకాల వర్షం.. అతలాకుతలం



2లో..

**గోవిందరావుపేట ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా రెండవసారి భారీ వర్షం కురవడంతో ఈనెల నాలుగో తేదీ శుక్రవారం రెండు గంటలు భారీ వర్షం కురిసింది. సోమవారం సాయంత్రం భారీ ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. దాంతో పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలపై చెట్లు పడడంతో పసర, గోవిందరావుపేట చల్వాయి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అదేవిధంగా గోవిందరావుపేట దుంపెల్లి గూడెం మధ్యలో భారీ వృక్షం నేలకొరిగింది.దుంపెల్లి గూడెం, తాతయ్య పెళ్లి,రాంనగర్ గ్రామాలకు రాకపోకలకు నిలిచిపోయాయి.

# పనులలో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలి..



2లో..

- పుష్కరాల పనులన్ని మే 4వరకు పూర్తి చేయాలి..
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- కాళేశ్వరంలో అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**కాళేశ్వరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** నిర్మాణంలో ఉన్న పుష్కరాల పనులన్ని మే 4వ తేదీ వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు.మొదటగా విఐపి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంప్ నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న నిర్మాణ పనులను, శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తున్న మరుగు దొడ్ల పనులను పరిశీలించి, అక్కడి నుండి ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల పనులను, విద్యుత్ స్థంబాల ఏర్పాటు..

# గంజాయి మత్తులో యువత చిత్తు

మొదటి పేజీ తరువాయి..

పెద్ద శబ్దాలతో వెళ్లడం, మత్తులో ఇతరులపై దాడులు, ప్రేమ వ్యవహారాలు తదితర కారణాలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వకపోతే దాడులు చేస్తున్నారు. జిల్లాలో విద్యార్థులు, యువత గంజాయి మత్తులో ఆరాచకాలకు పాల్పడుతున్నారు. కొందరు విద్యార్థులు, యువకులు ఎక్కువ గంజాయి తీసుకున్న వారు సైకోలుగా మారి అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా, ఇతరులతో ఘర్షణ పడుతూ కేసుల పాలై కుంటుంభ సభ్యులను పోలీస్ స్టేషన్ల చుట్టు తిప్పుతున్నారు. జిల్లాలో పట్టణాలతోపాటు గ్రామాలలో కూడా గంజాయి రవాణా అమ్మకాలు వినియోగం ఎక్కువగానే జరుగుతున్నాయి . మద్యపానం సేవిస్తే ఎక్కువ ఖర్చు కాగా గంజాయి తక్కువ కర్చుతో మత్తు రావడంతోనే యువకులు, విద్యార్థులు గంజాయికి ఎక్కువగా వాడుతున్నారు. ఈ మధ్య కాలంలో మళ్లీ గంజాయి ఆంధ్ర ప్రాంతం సరఫరా కావడం కరీంనగర్ చేరుకొని అక్కడి నుండి ఇతర ప్రాంతాలకు సరఫరా అవుతున్నట్లు సమాచారం. సరఫరా ఎక్కువ కావడం యువకులు ఎక్కువ అలవాటు పడడంతో పట్టణాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలకు వ్యాపించింది. వతరగతి పిల్లల నుండి మొదలు కొని ఇంటర్, డిగ్రీ విద్యార్థుల వరకు అనగా 15 నుండి 25 సంవత్స రాల యువకులు గంజాయి మత్తుకు భానిసై తూగుతున్నారు.


యువత గంజాయితో పాట మెడికల్ షాపులలో దొరికే వైట్నర్ దగ్గు సిరప్ను తాగుతున్నారు. విద్యుర్థులకు ఉచితంగా త్రాగించి అలవాటు చేస్తారు.


అంతే కాకుండా ఉదయం నుండి యువకులు గంజాయి సేవించి ఉండడంతో రోడ్డు పై వెల్లుచున్న వారి ప అసభ్యకరంగా ప్రవర్తించడం, ఘర్షణలకు దిగడం జరుగుతుంది. ఎక్కువ శాతం జిల్లాలోని గోదావరి ప్రాంతం అనగా మెట్పల్లి, మల్లాపూర్ రాయికల్, ఇబ్రహింపట్నం, ధర్మపురి ప్రాంతాలనుండి ఎక్కువ సరపర అవుతున్న సమాచారం. గంజాయికి బానిసైన యువకుల జీవితాలు వ్యర్థం అవుతున్నాయని వారి కుటుంబాలు అస్తవ్యస్తం అవుతున్నాయని, గంజాయి అలవాటు పడ్డ యువకులు కొందరు మృతి చెందగా, కొందరు పిచ్చివాల్లు అవుతున్నారని వారి వారి కుటుంబాలు దుక్కసాగరంలో మునుగుతున్నాయి. ఇప్పటికైన పోలీసు, సంభందిత అధికారులు ఇతర ప్రాంతాలనుండి జగిత్యాల జిల్లాకు సరఫరా అవుతున్న గంజాయి ఆరికట్టాలని, జిల్లాలో క్రయ, విక్రయాలు జరువుతున్నా వ్యక్తులపై చట్ట ప్రకార గట్టి చర్యలు తీసుకొని యువతను, వారి కుటుంబాలను కాపాడాలని కోరుతున్నారు.

## అకాల వర్షం.. అతలాకుతలం



మొదటిపేజీ తరువాయి





ఈదురు గాలులకు పెద్ద ఎత్తున రంగాపూర్, ప్రాజెక్ట్ నగర్, గోవిందరావుపేట, ఫుట్ ఫారం, కర్లపల్లి, చల్వాయి, భూసాపూర్ గ్రామాలలోమామిడి కాయలు రాలడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. చల్వాయి, శ్రీరాం పతి, కాలువల కింద కోతకొచ్చిన వరి పంటలు కూడా దెబ్బతిన్నాయి. భారీ వర్షం పడడంతో అభ్యదయ కాలనీలో,వరద పోటెత్తి ఇండ్లలోకి నీరు చేరింది. పసర, గాంధీనగర్, గ్రామపంచాయతీ పరిధిలో మెద్దుల గూడెం వరి కొనుగోలు కేంద్రాలలో రైతులు వరి కోసి ఆరబోసుకున్నారు. అకాల వర్షానికి తడిసి ముద్దయ్యాయి. మండలాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షంతో రైతులు, ప్రజలు ఇబ్బంది పడ్డారు. మండలంలో విద్యుత్ స్తంభాలపై, చెట్లు పడడంతో మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

## రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

**హసన్ పర్తి, ఏప్రిల్ 7, ప్రభాత వార్త.**

రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కే ర్ నాగరాజు, ఆదేశాల మేరకు హసన్ పర్తిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర లో భాగంగా సోమవారం బైరాన్ పల్లి నుంచి పాదయాత్ర చేసి సిద్ధాపురంలో అంబేద్కర్ విగ్రహానికి, గాంధీ విగ్రహానికి పూలమాలవేసి హరిచంద్ర నాయక్ తడలో పాదయాత్ర ముగించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా హసన్ పర్తి మండల ఇన్చార్జ్ బంక సరళ మరియు హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,.గాంధీ అంబేద్కర్ ఆశయాలను సిదా ంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నా ు.పార్లమెంట్ సాక్షి గా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదంతో ఉద్యమిద్దామని, భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చిన నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అని ఎద్దేవా చేశారు.గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ,రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ,అప్రజాస్వామ్య పాలన సాగిస్తుంది,ప్రజల సమాన హక్కులు,సమ న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగ ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూన్న తీరు తీవ్ర ఆక్షేపనియంగా ఉంది.ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో. బ్లాక్ అధ్యక్షులు తంగేళ్లపల్లి తిరుపతి. లక్ష్మారెడ్డి. జోరుక పూల. రామంచ దయాకర్. బిగుళ్ల సురేష్.వీర సుధాకర్ . పల్లె దయాకర్. శ్రీనివాస్ రెడ్డి. మంద రాజు. యుగంధర్. విజయ్. అశోక్. కన్నెబోయిన కుమార్ . బొక్క చిరంజీవి. భూక్యా రాజు. బుచ్చిరెడ్డి.మదన్ గౌడ్. స్వాతి.భవాని. అనిల్ మహేందర్.రమేష్ గౌరై కిరణ్. సంతోష్. తండా రాజు. నరేష్.కుమార్. చరణ్ నవీన్. నరేష్. భరత్.భగత్.ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలి..



మొదటిపేజీ తరువాయి

పుష్కర ఘాట్లలో స్నానఘట్టాలు, నిర్మాణ పనులను ఆర్ డబ్ల్యు ఎస్ ద్వారా నిర్మిస్తున్న మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఈఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే నెలలో కాళేశ్వరంలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కొన్ని చోట్ల శాశ్వత ప్రాతిపదికన పనుల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని త్వరిత గతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మరుగు దొడ్లు, మంచి నీరు, పుష్కర ఘాట్లలో స్నానఘట్టాలు, బట్టలు మార్చుకునే గదులు, చలువ పందిళ్ళ ఏర్పాటు చేయాలని మే 4వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని పేర్కొన్నారు. చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి , డీపీఓ నారాయణ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్ అధికారులు, దేవస్థానం ఈఓ ఎస్. మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## అప్రజాస్వామ్య పాలనలో నడిపిస్తున్న మోడి ప్రభుత్వం

### -కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

**సంగెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

ప్రజాస్వామ్య దేశంలో మోడి ప్రభుత్వం అప్రజాస్వామ్య పాలన నడిపిస్తుందని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ దుయ్యబట్టారు. జైబాపు, జైభీమ్, జైసంవిదాన్, భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా ఏఐసిసి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పరకాల నియోజకవర్గంలోని సంగెం, గీసుగొండ మండలాల్లో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టారు. సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్ల ఆధ్వర్యంలో నిర్వహించిన యాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడి ప్రభుత్వం చాపకింద నీరులా రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని భారతదేశంలోని ప్రతి పౌరుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని ప్రజాస్వామ్య దేశంలో కులమతాల బేధబావాలు లేవని అందరు సమానమే. హింసకు తావు లేదని బాపుజి మహాత్మగాంధీ డా.బీఆర్ అంబేద్కర్ చూపిన సత్యం, అహింస బావాలను పాటిస్తూ వారి ఆలోచనను ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాస్వామ్య పాలనలో హింసకు తావు ఇవ్వకుండ ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి కట్టుబడి ఉండి సమ సమాజం కోసం పాటుపడాలని ఆమె తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావాలతో భారతదేశంలో మతాల చిచ్చు రేపుతుందని భవిష్యత్తులో దేశంలో హింసలు చలరేగా ప్రమదం పొంచి ఉందని ఆమె తమ భావీకరణ ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో రాజ్యాంగానికి పొంచి ఉన్న ప్రమాదాన్ని ప్రతి భారతపౌరుడు అహింస మార్గంలో పోరాటం చేయాలని కుల, మత భావాలు లేకుండా దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహాత్యాగ పురుషులు తమ ప్రాణాలను అర్పించారని అందులో అహింస మార్గంలో శాంతియుతంగా పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చి ప్రపంచానికి శాంతి పితామహుడిగా బాపూజి మహాత్మగాంధీ ఆదర్శంగా నిలిచాడని భారతదేశంలో ప్రజల స్వేచ్ఛ కులం, మతం అనేబావన లేకుండా సమానత్వం కోసం రాజ్యాంగాన్ని రచించి భారత జాతికి అంకితం చేసిన మహనీయుడిగా బిఆర్ అంబేద్కర్ రాసినరాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు కూడా అనుసరించే దశలో ఉన్నాయని మరి ఇలాంటి రాజ్యాంగానికి బిజెపి, ఆర్ఎస్ఎస్ తూట్లు పొడుస్తూ అవమాన పరుస్తుందని భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తుందని ఆమె అన్నారు. నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను సర్వనాశనం చేసిందని ఆమె ఆవేదన చెందారు. భారతదేశం అంటేనే ఒకే కుటుంబం, ఒకే సమాజం, ఒకే జాతి, జాతియుత అనే భావనతో బలమైన సమాజాన్ని నిర్మిద్దాం, రాభోయే రోజుల్లో రాభోయే బావి ప్రధాని రాహుల్‌గాంధీ చేస్తున్న పోరాటానికి అండగా నిలుద్దాం. జైభీమ్, జైబాపు, జైసంవిదాన్ సిద్దాంతాన్ని పాటిద్దాం. మహనీయులు చూపిన రాజ్యాంగ మార్గంలో ప్రయణిద్దాం అంటూ యాత్రలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జక్కుల సరిత, రాజ్యాంగ పరిరక్షణ పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ కూచన రవళి, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీముగాని సౌజన్య, సంగెం మండల మాజీ ఎంపిపి కందకట్ల కళావతి, పరకాల నియోజకవర్గం అధికార ప్రతినిధులు జనగాం రమేష్, చాడ కొమురారెడ్డి, ఎనుమాముల డైరెక్టర్లు నర్సింహనాయక్, ఆకుల రుద్రప్రసాద్, నాగరాజు, కొమ్మాల లక్ష్మినర్సింహస్వామి దేవాలయ ఛైర్మన్ కదారి



రాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రావుల శ్రీనివాస్‌రెడ్డి, సంగెం మండల మహిళా నాయకురాలు అప్పాల కవిత, సంధ్యారాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి సాంబయ్యగౌడ్, విలాసాగరం వెంకటేశ్వర్లు, జగన్నాథచారి, మండల నాయకులు మెట్టుపల్లి రమేష్, జె.దేవేందర్, ఆర్.వరదరాజు, ఏ.రామకృష్ణ, రౌతు లింగయ్య, సునీల్, గణేష్, ప్రసీత్, ప్రతాప్‌రెడ్డి, కూసం రమేష్, సిహెచ్ సాంబరెడ్డి, బాపురావు, కే.శ్రీకాంత్. వి.శ్రీనివాస్‌రెడ్డి, ఎన్.సురేష్, ఎస్ ప్రభాకర్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

*ఏప్రిల్ 7, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని కొత్తూర్ బ్రిడ్జి వద్ద చాపల మార్కెట్ వద్ద సుమారు 25 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ మున్సిపల్ కమీషనర్ తానాజీ స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ తో కలిసి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను, డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, కోడెపాక గణేష్, సురేష్ బాబు, ముప్పిడి శ్రవణ్, రాజేశ్వరి, అనిత, గుత్తికొండ సురేందర్, శ్రీకాంత్, స్వప్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలిల అభ్యున్నతికి కృషి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

### పద్మశాలీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీ మేయర్ గుండు సుధారాణి

### చింతగట్టులో పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాప

### కోటి రూపాయల నిధులు విడుదల హాజరైన కమిషనర్, కార్పొరేటర్

*ఏప్రిల్ 7 ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

పద్మశాలిల అభ్యున్నతికి కృషి చేస్తూ వారి అభివృద్ధికి పాటుపడతానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం హసన్పర్తి మండల కేంద్రంలోని చింతగట్టు క్యాంపు వద్దగల పద్మశాలి స్థలంలో పద్మశాలి సంఘ భవన నిర్మాణం పనులకు ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి శ్రీకారం చుట్టారు. కోటి రూపాయల నిధులు విడుదల కాగా భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్రభుత్వం పద్మశాలిల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు, చేనేత రంగానికి నూతన జీవం పోస్తుందన్నారు. ఇప్పటికే చేనేత రంగానికి చేయూతనిస్తున్న ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలతో పద్మశాలీల అభివృద్ధి కోసం పాటుపడుతుందని, అన్ని రంగాల్లో పద్మశాలీలు డెవలప్ అయ్యేలా కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న నిధులతో పద్మశాలి కుల సంఘ భవనాన్ని అధునాతనంగా నిర్మించి పద్మశాలి కులస్తులకు అన్ని విధాల ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా పద్మశాలీల నినాదాలు హోరెత్తించాయి. ఈ కార్యక్రమంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కార్పొరేటర్ వరంగంటి అరుణ కుమారి, కమలాపూర్ వ్యవసాయ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, కార్యదర్శి వైద్యం రాజగోపాల్, తవుటం రవీందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, ప్రధాన కార్యదర్శి గోరంటాల రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, రాష్ట్ర నాయకులు గడ్డం భాస్కర్, కేశవామూర్తి, కుసుమ సతీష్, వేముల సదానందం, జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, బండ యాదగిరి, వెంగళ వేణుగోపాల్, సత్యూరి సంతోష్ , శ్రీరాముల విజయ్ , గైని సత్యనారాయణ, కేదాసి రాకేష్, బోప్ప శివశంకర్, గుండు పూర్ణచందర్, శ్యామ్, చక్రపాణి, ఆనందం, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ గారిచే జనవిజ్ఞాన వేదిక కరపత్రాలు ఆవిష్కరణ

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం ఏప్రిల్7 :*

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ను పురస్కరించుకొని, సోషల్ ఎడ్యుకేషన్ లో భాగంగా జన విజ్ఞాన వేదిక, హన్మకొండ జిల్లా కమిటీ బాధ్యులు, వేసవిలో జాగ్రత్తలు (ఎండ వేడి తీవ్రత నుంచి ఉపశమనం, ఉపాయాలు) మరియు కృత్రిమ రసాయన శీతల పానీయాలు నివారించాలి అనే కరపత్రాలను హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మేడం గారిచే ఆవిష్కరించారు. అలాగే ప్రథమ చికిత్సలు, శీతల జల కేంద్రాలు, ఆరోగ్యసదుపాయాల కల్పన, జిల్లా అధికారులు మరియు స్వచ్ఛంద సంస్థలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయుటకు ఒక విజ్ఞా పన పత్రాన్ని కలెక్టర్ గారికి అంద చేశారు. ఈ సందర్భంగా , రాష్ట్ర జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు ఆచార్య లక్ష్మారెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తం, ఉపాధ్యక్షులు డాక్టర్.రాములు, పి.ఉమా మహేశ్వర్ రావు ,కోశాధికారి పి.వేణు, వి.శ్రీనివాస్ కార్య వర్గ సభ్యులు కలెక్టర్ గారిని కలిసిన వారిలో ఉన్నారు..



# క్రీడలు ప్రారంభిస్తున్న సమ్మయ్యగౌడ్

*కేసముద్రం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*

క్రీడల వల్ల యువకు మానసికోల్లాసంతో పాటు ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుందని సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ అన్నారు. మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిశ్యత్ ఉంటుందన్నారు. క్రీడోత్సవాలను నిర్వహించే వారిని ప్రతి ఒక్కరు ప్రోత్సహించి తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ ప్రతినిధులు తనను కోరిన వెంటనే ప్రథమ బహుమతి కింద రూ.10016లు ప్రకటించినట్లు తెలిపారు. కాగా ఈ క్రీడలకు ద్వితీయ బహుమతిగా రూ.5015లు డిఇ విజయ్ ప్రకటించినట్లు క్రీడోత్సవాల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, కొండేటి కళాధర్, గొడిశాల వెంకన్న, రాచర్ల రాములు, గొర్రె వెంకన్న, కాలేరు వెంకన్న, కందుకూరి దాసు, తీగల సునిత, పద్మ, రాజేందర్, శ్రవణ్, అనిల్, సుమన్ పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు


# అగ్నికి ఆహుతైన మామిడి తోట

### తోటకు నిప్పు పెట్టిన దుండగులు


### సుమారు 30 లక్షల ఆస్తి నష్టం

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

పంట చేతికి వచ్చే దశలో అగ్నికి మామిడి తోట ఆహుతైంది. గుర్తు తెలియని వ్యక్తులు మామిడి తోటకు ఒక మూలన నిప్పంటించడంతో మంటలు చెలరేగి మామిడి చెట్లు పూర్తిగా దగ్ధమైన ఘటన ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని బూరుగుపేట



గ్రామపంచాయతీ రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన రైతు మొకిరాల తిరుపతి రావు కు చెందిన మామిడి తోటలో సోమవారం మధ్యాహ్నం అగ్నికి సుమారు 2వేలకు పైగా మామిడి చెట్లు కాలిపోయాయని రైతు తెలిపారు. గ్రామస్తులు, రైతు తిరుపతి రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 10 గంటల సమయంలో మామిడి తోట సమీపంలోకి కొంతమంది వ్యక్తులు వచ్చి వెళ్లారని, అటువైపు నుంచి క్రమంగా మంటలు రావడం చూసి మంటలను ఆర్పేందుకు గ్రామస్తులను సహాయంగా తీసుకుని వచ్చేందుకు వెళ్లగా వచ్చేవరకు మంటల ఉధృతి పెరిగి పంట ధ్వంసం అయిందని తెలిపారు. ఈ తోటలో 2వేలు పైగా చెట్లతో పాటు డ్రిప్ పైపులు



కాలిపోయాయని అన్నారు. దీంతో సుమారు 30 లక్షల ఆస్తి నష్టం జరిగిందని రైతు కన్నీరు కారుస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధిత రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనున్నట్లు రైతు తెలిపారు.

# దొరికిన ఫోన్ ను పోలీసులకు అప్పగించిన దిశ రిపోర్టర్

### ఎస్సై చేతులమీదుగా భాధితునికి అప్పగింతా

*ప్రభాత వార్త ఏల్కతుర్తి ఎల్కతుర్తి*

మండలంలోని దామెర గ్రామానికి చెందిన ఖిదిశఖి పత్రిక రిపోర్టర్ నిజాయతీనీ చాటుకున్నాడు. దామెర నుండి ఇందిరనగర్ వెళ్లే దారిలో రూ. 10 వేలు విలువ గల ఫోన్‌నీ గుర్తు తెలియని వ్యక్తి పోగొట్టుకోగా, ఆ సెల్‌ఫోన్‌నీ గుర్తించిన హరీష్ ఎస్సై ప్రవీణ్ కుమార్ కు అందజేశారు. ఆ ఫోన్ ను పోగొట్టుకున్న వ్యక్తిని సెంట్రల్ ఎక్విపెమెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) సిస్టమ్ ద్వారా గుర్తించి ఎల్కతుర్తి మండలం ధామేర గ్రామానికి చెందిన సాతురి సదయ్య అనే బాధితుడి మొబైల్ అని తెలాగ స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ బాదుతునికి అందించి హరీష్ ని అభినందించారు.



కాటారం వార్త

## గురుకులంఫలితాలలో బ్రిలియంట్ ప్రభంజనం

**మండలంలోనే అత్యధిక సీట్లు**

*మల్హర్ రావు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలోగల బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ గత ఫిబ్రవరిలో ప్రభుత్వం నిర్వహించిన గురుకులం ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో 21సీట్లు సాధించి మండలంలోని అత్యధిక సీట్లు సంపాదించిన విద్యాసంస్థల నిలిచిందని పాఠశాల కరస్పాండెంట్ వాల శశిధర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ 5వ తరగతి లో 9మంది విద్యార్థులు సీట్లు సాధించినట్లు వారిలో చిటీ అమూల్య,గడ్డం రజినీ,గడ్డం రకుల్ తన్విక, కట్కం పూజ శ్రీ,జరుపుల హేమ శ్రీ, గుండా చక్రవధన్,యశడపు సాత్విక్,పాలకుర్తి హిమాన్ సాయి,బుదరపు వరుణ్,6వ తరగతి లో గొడిశాల అశ్విని, చెర్ల మానస,ఆకుల శ్రీ హర్ష,మాచెర్ల హనిష్,బొంతల రేష్మంత్, యశడపు దీపక్,గంగాధర వర్షిత్,ఆకుల హర్ష వర్ధన్, ఉదరి రాజు,గంగుల సాత్విక్,7వ తరగతి పున్నాం ప్రశాంత్, 9వ తరగతి పున్నం శూశాంత్ లు సీట్లు సాధించారు.మా బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో క్రమశిక్షణ,పిల్లల మీద ప్రత్యేక శ్రద్ధ చూపడం ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారికి ఎగ్జామ్ అంటే భయం లేకుండా చూపడం మా ప్రత్యేకత అనుభవం గల స్టాఫ్ చే వారికి కోచింగ్ ఇవ్వడం జరిగింది. ఇదీ మొదటి లిస్ట్ మాత్రమే రెండవ లిస్ట్ లో ఇంకా మరికొన్ని సీట్లు పెరిగే అవకాశం ఉంది అని అన్నారు.సీట్లు సాధించిన విద్యార్దులకు స్టాఫ్ తో కలసి అభినందించారు.బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో మండలం లోనే అత్యధిక సీట్లు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

*మల్హర్ రావు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*



మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన విజ్జగిరి లింగమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధు పరామర్శించారు. అదేవిధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన అక్కినవేని మాంతయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మరియు చిన్నతుండ్ల గ్రామంలో కోట ఎర్ర సమ్మయ్య ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రామారావు, మాజి సర్పంచ్ లు పులిగంటి మమత నర్సయ్య, మాజి ఉప సర్పంచ్ తోట రాజేశ్వర్ రావు, సీనియర్ నాయకులు పద్దురావు, అయిలి కిష్టయ్య సోషల్ మీడియా ఇన్చార్జి అక్కినవేని సుమన్, గ్రామ కమిటీ అధ్యక్షులు పంతకాని వెంకట్ రాజు, పులిగంటి రాములు, అవిర్నేని పురుషోత్తం రావు, యూత్ అధ్యక్షులు ఆయిలి సతీష్, వివిధ గ్రామాల నాయకులు ఇండ్ల మహేందర్, అక్కినవేని సమ్మయ్య, ఇండ్ల శివ సారయ్య, గుంటోజి మల్లయ్య, కొలేటి సత్యనారాయణ, అక్కినవేని లక్ష్మయ్య, రవి, మరియు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య**

*మల్హర్ రావు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*

మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడతల రాజయ్య మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం అని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడం జరిగిందని బడితల రాజయ్య అన్నారు. సన్న బియ్యం పంపిణీ తో



ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినే అవకాశం కలిగిందని మరియు రైతు సోదరులు పండించే సన్న రకం ధాన్యానికి డిమాండ్ పెరుగుతుందని, బ్లాక్ మార్కెట్ రేషన్ దందా ఆగిపోతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రగిరి సంపత్, యూత్ అధ్యక్షుడు నస్పూరి తిరుపతి సంగమ్ రమేష్ చంద్రగిరి అశోక్, గాదె గట్టయ్య, మాజీ వార్డు సభ్యులు చిగురు సదయ్య, వేముల చంద్రమోహన్, పగడాల లింగయ్య, అల్లాడి సురేష్ , మూడేతుల రమేష్ , భీమని వెంకట స్వామి , చిట్యాల లచ్చాయ, కమ్మారి రమేష్ , కంబాల శంకరయ్య , మంతెన సూర్య కిరణ్, చిర్ర ఎల్లారి, కన్నూరి చిన్న కుమార్ , దుబ్బల రమేష్ ఎనగంటి రమేష్ సంగమ్ సత్యనారాయణ చింతల శీను జాడి సమ్మయ్య. కంబాల శంకర్. మంచినీళ్ల సమ్మయ్య కాంగ్రెస్ నాయకులు మరియు మహిళా సోదరీమణులు తదితులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-మా కుటుంబంపై ఉన్న ప్రేమానురాగాలకు ఎల్లప్పుడు సేవకులమే**

**-భవిష్యత్తులో పేద ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవ కార్యక్రమాలు**

**-శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**

*కాటారం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*

ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మరియు శ్రీను బాబు సోమవారం ప్రారంభించారు. దివంగత నేత, మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 26వ వర్ధంతి సందర్భంగా



పుష్పగిరి ఆసుపత్రి వారు కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని దివంగత నేత, మాజీ స్పీకర్ శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు 26వ వర్ధంతి సందర్భంగా కాటారం మండలంలో ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేసినందుకు పుష్పగిరి ఆసుపత్రి యాజమాన్యనికి కృతజ్ఞతలు తెలిపారు. కంటి చూపు లోపం ఉన్న ప్రతి ఒక్కరు వచ్చి కంటి పరీక్ష చేసుకోవాలని, చికిత్స అవసరం ఉన్న ప్రతి ఒకరికి ఉచితంగా వైద్య సేవలు అందించి, కంటి అద్దాలు కూడా ఇస్తారని తెలిపారు. మా కుటుంబంపై మీకున్న ప్రేమనురాగాలకు మేము ఎల్లప్పుడూ సేవకులుగా ఉంటామని, భవిష్యత్తులో మరిన్ని పేద ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలను మీ ముందుకు తీసుకువస్తామని అలాగే ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు, ఎంపీడీఓ అడ్డూరి బాబు, పిహెచ్సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవి కాలం వృధాగా పోతున్న మంచినీరు

**గణపురం బస్టాండ్ లో పగిలిన మంచినీటి పైప్ లైన్**

**చూసి చూడనట్టు వివరిస్తున్న అధికారులు**

**పట్టించుకోని మిషన్ భగీరథ, పంచాయితీ అధికారులు**

**చాలా రోజుల నుండి వృధాగా పోతున్న మంచినీరు**

*గణపురం ఏప్రిల్ 7 ప్రభాత వార్త.*

గణపురం మండల కేంద్రంలో బస్టాండ్ లోకి వెళ్లే సిసి రోడ్డు క్రింద భాగంలో పైప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతున్నా మిషన్ భగీరథ అధికారులు గానీ పంచాయతీ సిబ్బంది గానీ



పట్టించుకోవడం లేదు. దీంతో గణపురం ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు బురదమయమవుతుంది. గత కొన్ని నెలలుగా మంచినీటి పైప్ లైన్ పగిలి బస్టాండ్ లోపలికి వెళ్లే సిసి రోడ్డు పై నుండి నీరు ప్రవహిస్తూ పరిసరాలు మొత్తం బురదమయ మవుతున్నాయి. దీంతో పరిసరాల్లో ఉన్న దుకాణ సముదాయాలు ముందు నీరు నిలిచి వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. నీరు వృధాగా పోవడమే కాకుండా నిరంతరం ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకల వల్ల సీసీ రోడ్డు పూర్తిగా పగిలి కృంగిపోయింది. పైప్ లైన్ పగిలి నెలలు గడుస్తున్నా మిషన్ భగీరథ అధికారులు కానీ స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదు. బస్టాండ్ రోడ్డు పూర్తిగా బురదమయమై వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అయినప్పటికీ అధికారుల్లో ఎలాంటి కదలిక లేదు బస్టాండ్ కు వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితి ఇలా ఉన్నా అధికారులు ఎవరూ అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో దుకాణ సముదాయాల యజమానులు ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గణపురం గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



## రక్తదానం ఒక పుణ్య కార్యం రక్తదానం ప్రాణదానం తో సమానం..

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త సుబేదారి:

మానవతా దృక్పథంతో సంప్రదాయాన్ని అనుసరించి సేవ సహాయోగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఈ రోజు 61 వ డివిజన్ ఫాతిమా నగర్ వడ్డేపల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం దగ్గర వడ్డేపల్లి ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ మహాత్మా గాంధీ స్మారక వైద్య శాల రక్తనిధి కేంద్రం వరంగల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...అత్యవసర సమయంలో అవసరమైన వారికి రక్తానికి కొరత లేకుండా చూడాలని లక్ష్యంతో స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.కుల,మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సేవ చేయాలనే ధ్యేయంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అన్నీ దానాల్లో కల్లా రక్తదానం మహత్తర పుణ్య కార్యం అని, రక్తదానం ప్రాణదానంతో సమానం అని అన్నారు.భారతదేశంలో ప్రతి రెండు సెకన్లలో ఒక వ్యక్తికి రక్తం అవసరం పడుతుంది. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గజపాక రమేష్, తక్కలపల్లి సాగరిక రావు, మేజిషియన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నాగరాజు, మండల సమ్మయ్య, నాయిని లక్ష్మా రెడ్డి, కూరాకుల భారతి, లహరి, అనుకోటి పున్నం , శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు





## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కాకతీయ ప్రభుత్వ కళాశాల( అటానమస్)లో రక్తదాన శిబిరం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజా రెడ్డి

ప్రభాతవార్త హన్మకొండ ( విద్యా విభాగం ఏప్రిల్ 7 :

ప్రపంచ ఆరోగ్యదినోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయ ప్రభుత్వ కళాశాల (అటానమస్) హన్మకొండ, జాతీయ సేవా పథకం యూనిట్స్ 1,2,3 !! 4 మరియు విదిధి, హెల్త్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ వారి సౌజన్యంతో ఈరోజు కళాశాల ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించబడినది. ఈ శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజా రెడ్డి గారు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ప్రొ. ఈసం నారాయణ గారు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రెడ్డి గారు మాట్లాడుతూ కాకతీయ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా సామాజిక సేవలో కూడా ముందుంటుందని అన్నారు. తలసీమియా బాధితులను ఉద్దేశించి ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్ ఈసం నారాయణ గారు మాట్లాడుతూ జాతీయ సేవా పథక విభాగం, కాకతీయ ప్రభుత్వ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం వారు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని తెలియజేసినారు. విద్యార్థులు చేసే రక్తదానం వల్ల రక్తం అత్యవసరమైన వారికి ప్రాణదానం చేసినట్లు అవుతుందని, రక్తదానం చేయడం చాలా మంచి అలవాటని తెలియజేసినారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పక్షాన డాక్టర్ మదన్ మోహన్ గారు, మోటివేటర్ శ్రీనివాస్ గారి నేతృత్వంలో విద్యార్థుల నుండి రక్తాన్ని సేకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రజనీలతగారు, జాతీయ సేవా పథకం విభాగం ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి. సీతారాములు, డాక్టర్ గన్ సింగ్, డాక్టర్ బి. సంధ్యారాణి డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ ఎన్సిసి ఆఫీసర్ డాక్టర్ రమేష్, కేర్ టేకర్ డాక్టర్ ప్రసూన, హెల్త్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ రోహిణి మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు. రక్తదానం చేసిన అధ్యాపకులలో డాక్టర్ మాలతీలత,డాక్టర్ రమేష్, వేణు, వసంత ఉన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, అధ్యాపకులు కలిపి 45 యూనిట్ల రక్తాన్ని ఇచ్చారు.



## ప్రజావాణి వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలి ..

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

హనుమకొండ కలెక్టరేట్:


వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వినతులతో వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే చర్యలు తీసుకునే విధంగా కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను విన్నవిస్తూ 106 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా అధికారులతో పాటు పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.



## జై బాబు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీ

వేలేరు ఏప్రిల్ 7 ప్రభాతవార్త.

ఈరోజు ఎర్రబెల్లి గ్రామంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు మరియు ప్రజలు మమేకమై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం చిట్టెంపల్లి ఐలయ్య గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవీందర్, మహనీయుల అధ్యక్షుడు కొలువురి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దసాని వరుణ్, దస్తరి కిషోర్, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.






## పింగిళి మహిళా కళాశాలలో సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షలు

ప్రభాతవార్త హన్మకొండ ( విద్యా విభాగం ఏప్రిల్ 7 :

"విజయ వ్యూహాలు ఉజ్వల భవిష్యత్తు" అనే అంశంపై అవగాహనా సదస్సు ప్రిన్సిపాల్ ప్రొ.బి.చంద్రమౌళి స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (ఎ), వడ్డేపల్లి, హనుమకొండ నందు కాంపిటీటివ్ సెల్ మరియు కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో "పోటీ పరీక్షలు మరియు కెరీర్ ఎంపికలు: విజయ వ్యూహాలు ఉజ్వల భవిష్యత్తు" అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఇందులో విష్ణు ఐఎఎస్ ఆధునిక గురుకుల యుపిఎస్సి ప్రేపరషన్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ విష్ణు వర్దన్, పరిమిత వనరులతో అద్భుతమైన విజయాలు సాధించిన ఆల్ ఇండియా ర్యాంక్ సింగిల్ డిజిట్ ర్యాంక్ హోల్డర్ల యొక్క స్ఫూర్తిదాయక విజయగాథలను విద్యార్థులకు తెలియ జేశాడు. ఆయన ప్రసంగం విద్యార్థులను దృఢ సంకల్పంతో, ఏకాగ్రతతో తమ కలలను సాకారం చేసుకునేలా ప్రేరేపించింది. ప్రభుత్వ ఉద్యోగాలను ఎలా ఛేదించాలనే దానిపై సవివరమైన రూట్ మ్యాప్ను



విద్యార్థులకు అందించారు. అతని మార్గదర్శకత్వం, వ్యూహాత్మక ప్రణాళిక, స్థిరమైన కృషి మరియు అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పింగిలి కళాశాలకు మద్దతుగా, విష్ణు కళాశాల లైబ్రరీకి విలువైన పుస్తకాలను ఉచితంగా అందించారు. రాబోయే స్కాలర్‌షిప్ పరీక్ష గురించి విష్ణు విద్యార్థులకు అవగాహన కల్పించారు, మెరిట్ అభ్యర్థికి 100!! ఉచిత కోచింగ్ ఇవ్వబడుతుందని వివరించారు.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. బి. చంద్రమౌళి విద్యార్థులను ఉత్తమ అవకాశాలను అన్వేషించడానికి ప్రేరేపిస్తూ, విద్యార్థులకు అవసరమైన అధ్యయన సామగ్రిని అందిస్తామని అన్నారు. భవిష్యత్తులో తమ కళాశాల విద్యార్థినిలకు విష్ణు వర్ధన్ విస్తృత సహకారం అందించాలని కోరారు. వీలైనంత త్వరగా కళాశాలలో సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు ఉచిత కోచింగ్ నిర్వహించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. వంద మందికి పైగా విద్యార్థులు ఈ సెమినార్‌లో చురుకుగా పాల్గొని సెషన్ ముగింపులో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పాల్గొన్న వారందరికీ వారి ప్రిపరేషన్ కోసం ఉచిత కరెంట్ అఫైర్స్ పిడిఎఫ్ ను ఉచితంగా అందిస్తానని చెప్పారు.క్యారియర్ గైడెన్స్ కన్వీనర్ జె. లకన్ సింగ్ ఈ అవకాశాన్ని వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రేరేపించారు. వైస్ ప్రిన్సిపాల్ జి. సుహాసిని విద్యార్థులనుప్రోత్సహించారు.మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ జి. రేణుక, కోకన్వీనర్ అవగాహన కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించారు.ఈ కార్యక్రమంలోఫ్యాకల్టీ సభ్యులు డా. బి. మహిత, కె. వైష్ణవి !! సిహెచ్. నవ్యభాను, బి.సంతోషి, లైబ్రేరియన్ యుగేందర్ తదితరులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### - అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తహసిల్దార్లను ఆదేశించారు. సోమవారం రబి సీజన్‌ను పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. ప్రతీకేంద్రం పూర్తిస్థాయిలో పనిచేసే వరకు రెవెన్యూ వ్యవసాయ శాఖ, సివిల్ సప్లై అధికారులు పర్యవేక్షణ చేస్తూ సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. రిజిస్టర్‌లో ఏర్పాటు చేయాలని కేంద్రాలకు కావలసిన సామాగ్రిని సమకూర్చాలన్నారు. సంబంధిత అధికారులు కేంద్రాల ఏర్పాటుకు నివేదిక ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ గోపిరామ్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హాథిరాం అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

బచ్చన్నపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈవో ఇర్రి వెంకట్ రెడ్డి, ఎంపిడివో మల్లికార్జున్ అన్నారు. 2025-26 విద్యాసంవత్సరంలో కొత్త ప్రవేశాల కొరకు ఉపాధిహామీ పనులు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసారు. ఈసందర్భంగా బచన్నపేట ఎంపిడివోలో వారికి ప్రభుత్వ పాఠశాలలో అందించే నాణ్యమైన విద్యగురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బచన్నపేట ఎంఈవో, ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి నూనెముంతల నిఖిత, తల్లిదండ్రులు మేకల మహేష్, జెరిపోతుల మధు,మునుపటి రమేష్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

బచ్చన్నపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :

రైతులు కష్టపడి పండించిన పంటను దళారుల చేతుల్లో పెట్టి మోసపోవద్దని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి అన్నారు. సోమవారం మండలంలోని పోచన్నపేట, నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకే ధాన్యాన్ని విక్రయించవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నేరుగా ధాన్యాన్ని తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. రైతులను మోసగిస్తే దళారులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో కొడవటూరు గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూకలబాల్ రెడ్డి, ఏఈవోలు హారిక, విజ్జేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, సిసిలు నర్సింహులు, తిరుమల, వివో అధ్యక్షురాలు దంతురి బాలమణి, గందల స్వరూప, మడిపల్లి బాలమణి, వస్పరి శ్రీలత, వివో ఎ.ప్రేమలత, సద్దిలలిత, గ్రామస్థులు నాయకులు శ్రీధర్, గుడా సిద్దరెడ్డి, చింతపండు అంజయ్య, ఫిరోజ్, కొక్కలకొండ బాబు, నర్సిరెడ్డి, శివరాములు,గట్టు మల్లయ్య, నాగిరెడ్డిపల్లి వి.ఓ.ఎ లు సులోచన హేమలత వి.ఓ అధ్యక్షురాలు శోభ స్వప్న కమిటీ సభ్యులు బ్యాగ్యలక్ష్మీ మల్లమ్మ మమత ఎల్లమ్మ హమ్మలి అధ్యక్షుడు కర్రె నర్సింహులు, శశిధర్‌రెడ్డి, కుక్కల రాములు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఆర్థికపురోగతి సాధించాలి

జనగామ టౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :

వెనుకబడిన తరగతుల కులాల యువత స్వయం ఉపాధితో ఆర్థిక పురోగతి సాధించాలని జిల్లా వెనుకబడిన సంక్షేమ అధికారి బి.రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వెనకబడిన తరగతుల కులాలకు (బి.సి, యం.బి.సి,ఈబీసీ, ఈ.డబ్ల్యూ.ఎస్) వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు అంది పుచ్చుకొని తద్వారా ఆర్థిక పురోగతి సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువవికాసం పథకం ప్రకటించిందని, ఈ పథకం క్రింద బి.సి యం.బి.సి, ఈబీసీ, ఈ.డబ్ల్యూ.ఎస్ వర్గాల ప్రజలు స్వయం ఉపాధి పథకాలకు దరఖస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.అభ్యర్థులు మీసేవ, నెట్ సెంటర్‌లో ఓబీఎంఎంస్ పోర్టల్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొని దరఖాస్తు ఫారంకాపీతో పాటు ఆధార్‌కార్డు, రేషన్ కార్డ్ (లేదా) ఆదాయ ధృవీకరణ పత్రం, కులధృవీకరణ పత్రం, (తెలంగాణ ఏర్పడిన తర్వాత జారీ చేయబడింది), శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాల కోసం), పట్టాదార్ పాస్‌బుక్ (వ్యవసాయ పథకాల కోసం), సదరం సర్టిఫికేట్ (పీడబ్ల్యుడి ల కోసం) పాస్‌పోర్ట్ పరిమాణ ఫోటోగ్రాఫ్‌తో వాటిని జత చేసి గ్రామీణ యువత మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోను, పట్టణ యువత మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలోను అందచేయాలన్నారు.ఆన్లైన్‌లో దరఖస్తు చేసుకోవడం వీలుకానీ అభ్యర్థులు నేరుగా మండల ప్రజాపరిషత్ కార్యాలయం, మున్సిపల్ కమీషనర్ కార్యాలయంకి వెళ్లి దరఖస్తుఫారంలో స్వయంగా వివరాలు నమోదుచేసి పైన తెలిపిన సంబంధిత పత్రాలు జతచేసి మండల ప్రజాపరిషత్ కార్యాలయం లేదా మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో ఇవ్వాలన్నారు.ఆన్లైన్, ఆఫ్‌లైన్ లో ఎలాదరఖస్తు చేసినా అభ్యర్థులు దరఖస్తు కాపీని డౌన్లోడ్ చేసుకొని సంబంధిత పత్రాలు జతచేసి మండల ప్రజాపరిషత్ కార్యాలయం లేదా మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో ఇవ్వవలసి ఉంటుందన్నారు.అభ్యర్థులు దయచేసి మధ్యవర్తుల వదంతులు నమ్మకుండా మీ యొక్క దరఖాస్తు పత్రాలను కచ్చితంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయం లేదా మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

# అభివృద్ధిచుసి ఓర్వలేకనే ప్రతిపక్షాల విమర్శ

రఘునాథపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :



దళితులను అడ్డం పెట్టుకొని రాజకియం చేస్తున్న అగ్రవర్ణ నాయకులకు, దళిత కార్డును ఉపయోగించుకుని స్థాయి మరిచి విమర్శలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులకు హెచ్చరిక చేస్తున్నామని జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోనాసి క్రాంతికుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎస్ఆర్‌గార్డెన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరైన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అగ్రవర్ణ అహంకారంతో కడియం శ్రీహరిపైన అసత్య ఆరోపణలు చేస్తూ తనవెంట ఉన్న దళితుల్ని ముందుపెట్టి వారితో అడ్డగోలుగా, అసభ్యకర మాటలు మాట్లాడిస్తూ సోషల్ మీడియా వేదికగా నీచరాజకీయాలు చేస్తు పబ్బంగడపడం కాకుండా, దమ్ము ధైర్యం ఉంటే అభివృద్ధిలో పోటీపడాలని హెచ్చరించారు. 15సంవత్సరాలుగా అభివృద్ధిలో వెనుకబడిన స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో కేవలం 15 నెలలోనే 800 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం చూసి కూడా 8పైసల పని కూడా కాలేదని పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడే ధోరణి చూస్తొంటే కేవలం ఇవి అన్ని అసత్య ఆరోపణలు అని ప్రజలకు అర్థం అవుతుందన్నారు. అభివృద్ధిలో పోటీ పడలేక, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీపైన బురద జల్లాలని, ఏదో ఒక విధంగా జనాలలో ఉండాలని కడియం శ్రీహరి పార్టీ మారిన విషయాన్ని ఏకైక ఎజెండాగా పెట్టుకుని కొంతమంది రౌడీషీటర్లతో, తమ అనుచరులతో నీచపు మాటలతో ప్రజలను మోసంచేసే విధంగా ఉన్న వారి పనితీరును మార్చుకోకపోతే యువజన కాంగ్రెస్ సైనికులు తగిన బుద్ధి చెప్తారని నాయకులను హేచ్చరించారు. దళిత జాతి లో పుట్టి, సామాజిక సేవలు రాజకీయాలలో రానిస్తున్న నాయకులు ఎవరైనా అగ్రవర్ణ నాయకుల ఆదేశాలతో తమ తమస్థాయి మరిచి, రాజకీయ సంస్కృతిని నీ మారుస్తూ మనం ఏది మాట్లాడిన చెల్లుబాటు అవుతుందని కొందరు దళిత జాతికే మచ్చ తెచ్చే ధోరిని మార్చుకోవాలని, మన కష్టం మన శ్రమ మన జాతి అభివృద్ధికి దొహద పడాలి తప్ప, ఇంకొకరి కాళ్ళ దగ్గర మన విలువలు తాకట్టు పెద్దవొద్దని ఒక దళిత నాయకుడిగా తాను కోరుకుంటున్నట్టుగా బోనాసి క్రాంతి కుమార్ తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు ఇల్లందుల విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీటకూరు సంపత్, మొగిలి పాక ఉదయ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు మునీర్, ప్రధాన కార్యదర్శిలు చీట కోయిల హరీష్, మద్దూరు శ్రీకాంత్, రఘునాథపల్లి మండల అధ్యక్షులు మంగు రామకృష్ణ, పుల్ల విక్రమ్, నర్రా అశోక్, రాకేష్, శేఖర్ , లింగాల ఘనపూర్ నాయకులు తిప్పరపు ప్రసాద్, శివ, క్రాంతి, లవన్ పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై చేస్తున్న కుటలను తిప్పికొట్టాలి

బచ్చన్నపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :



జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమం బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది. డప్పు చప్పులతో పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మహనీయులు డాక్టర్ భీమ్రావు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం గురించి గల్లి గల్లిన తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ చైతన్యవంతం చేశారు. అనంతరం బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి కార్యక్రమానికి ఇన్‌చార్జిగా హాజరైన ఆగంరెడ్డితో కలిసి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి గొప్ప గ్రంథమైన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర కేంద్ర ప్రభుత్వం బిజెపి చేస్తుందని బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే బిజెపి వారు పదవులను అనుభవిస్తున్నారు అనే విషయం మరిచిపోవద్దని భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నంచేస్తే మా ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సహించేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి కావ్యశ్రీ రెడ్డి,సిద్దులగుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అక్కిరెడ్డి శ్రీధర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జంగిటి విద్యానాద్, ఇజ్జగిరి రాములు, ఆరుగోండ పరుషరాములు, అగయ్యగౌడ్, అల్వాల ఎల్లయ్య, గుర్రం బాలరాజు, మహిపాల్ రెడ్డి, మేకల ఉపేందర్‌రెడ్డి, కొక్కలకొండ బాబు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీసెల్ అధ్యక్షులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



రైతులు సద్వినియోగం చేసుకోవాలి. చైర్మెన్ తోట రమేష్.

**మంగపేట ఏప్రిల్7, ప్రభాత వార్త ,** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పండించిన ధాన్యాన్ని రైతులు అమ్ముకోవాలని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని మంగపేట ది రైతు సేవా సహకార సంఘం చైర్మెన్ తోట రమేష్ అన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను చైర్మన్ తోట రమేష్ తహసీల్దార్ తోట రవీందర్ సోమవారం ప్రారంభించడం జరిగింది. తిమ్మంపేట. కొత్తపేట. బాలన్నగూడెం. బుచ్చంపేట. బోర్ నర్సా పురం. వాగొడ్డుగూడెం. వాడగూడెం, కతిగూడెంలో ధ్యానం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది తహసీల్దార్ రవీందర్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని బయటి ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు అమ్మ వద్దని రైతులు మోసపోవద్దని అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూపాయలు 2320, సీ గ్రేడ్ ధాన్యానికి రూపాయలు 2300, ఇవ్వడం జరుగుతుందని తెలి పారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్య పడవద్దని ఆయన కోరారు. ధాన్యాన్ని ప్రభుత్వం చెప్పిన విధంగా తాలు, తేమ మట్టి శాతాన్ని తక్కువగా ఉండే విధంగా చూసుకుని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు. అకాల వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచిం చాడు. ఈ కార్యక్రమంలో, సొసైటీ సీ ఇ ఓ జగన్నాథం వైస్ చైర్మన్. కాడబోయిన నరేంద్ర .డైరెక్టర్లు దేగల ఆదినారాయణ, అచ్చ సత్యం, నర్రా శ్రీధర్, రైతులు శానం నవీన్ ఆక.దామోదర్ పూజారి ధనుంజయ్ పూసాల కనకం మైల శ్రీనివాసు దుర్గం ఏకాంతరావు బండపల్లి నరసయ్య మరియు ఏఇఒ గాయత్రి, ఆక మహేష్ సొసైటీ సిబ్బందిపూజారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాన్ సీడ్ పౌండేషన్ ఆధ్వర్యంలో నూతన బస్ స్టాండ్ నిర్మాణం.

ఏటూరునాగారం రూరల్, ఏప్రిల్ 07, ప్రభాత వార్త :



మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామంలో పాన్ సీడ్ పౌండేషన్ ఆధ్వర్యంలో నూతన బస్ స్టాండ్ ను సుమారు రెండు లక్షల రూపాయల ఖర్చుతో రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ మరియు పాన్ సీడ్ కంపెనీ జెడ్ ఎం హేమంత్ ల చేతుల మీదుగా రిక్వెస్ట్ బస్ స్టాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ, ఎన్జీఓ లు ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయాలనీ ప్రజలకు ఉపయోగపడే పనులు చేసే వారికి మా సాకారం ఉంటుందన్నారు.పాన్ సీడ్ కంపెనీ జెడ్ఎం హేమంత్ మాట్లాడుతూ, మా సంస్థ రైతుల మనస్సులో ఉందని, మా కంపెనీ మంచి విత్తనములు, రైతులకు దిగుబడి వచ్చేటువంటి విత్తనాలు ఇచ్చి రైతులు మనసులో స్థానం సంపాదించుకొందని అన్నారు. సామాజిక సేవలో భాగంగా ఈ యొక్క రిక్వెస్ట్ బస్ స్టాప్ ఈ ప్రాంత ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేయడం జరిగినది అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా డ్రైనేజి, టైల్స్ పనులు

నాణ్యతాలేని ఇసుకవాడుతు న్న కాంట్రాక్టర్,

పనులను పట్టించుకోని క్వాలి టి అధికారులు,

పనుల వైపు చూడని సంబంధి త శాఖ అధిచారులు.

నాణ్యతలేని పనులతో కోట్ల నిధులు దుర్వినియేగం.



**తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రిల్ 07)** మండలకేంద్రమైన తాడ్వాయిలో నిర్మిస్తున్న డ్రైనేజి కాలువ పైబిల్లల నిర్మాణంలో నాణ్యతా లేక సిమెంట్ కాంక్రీట్ వేసిన కొద్దిసేపటికే పగుళ్లు వస్తున్నాయని స్థానికులు ఆరో పిస్తున్నారు కాంక్రీట్ లో వేసే సిమెంట్ నాసిరకమె, క్యూరింగ్ లేకనే పగుళ్లు వస్తున్నాయి మండల కేంద్రమైన తాడ్వాయిలో బస్టాండు కు ఎడమ వైపు నుంచి గ్రామపంచాయితీ వద్ద ఇందిరానగర్ వెళ్లెరోడ్ వద్ద రెండువైపుల బాగా పగుళ్లుతేలాయి. చూసినస్థానికులు, ప్రయాణికులు ఇదేమిటి అని గుమస్తాను అడిగితే ఆ పానులు అంతె దానికి ఎవరేం చేయలేరని మొండిగా చెబుతున్నాడు. పనులవద్ద కాంట్రాక్టర్ ఉండకుండానే మేస్త్రీలె పనులు అష్టారాజ్యంగా చేస్తున్నారు. ఇదిలా ఉండగా పనుల్లో మరొక కుంభకోణం చోటుచేసుకుంది. తాడ్వాయిలోని ప్రధానరోడ్డుకు మంచినీళ్ల బావివైపున నిర్మిస్తున్న సిమెంట్ బిల్లల నిర్మాణంలో కింద నాణ్యత లేని దుబ్బ, గుళకరాళ్లు గల ఇసుకను పోయించారు. కాంట్రాక్టర్ దగ్గర లేకపోవడం తొ ఇసుక అడవినుంచి తరలించే వ్యక్తులు నాణ్యతలేని ఇసుకను పోసిచేతులు దులుపు కున్నారు. అదిగ మనించని మేస్త్రీ ఆ నాసిరకమైన ఇసుకతోనె పనులు చేస్తు న్నాడు. పట్టనాలకే పరిమితమైన సంబం దిత అధికారులు పట్టించు కోవడం లేదా? లేక కాంట్రాక్టర్ తొ చేతులు కలిపారా? అనె సందే హాలు సర్వత్ర వస్తున్నాయి. గ్రామ పంచాయితీ కి వెళ్లె దారిలో నిర్మిస్తున్న డ్రైనేజి పైవేసె బిల్లల నిర్మాణం అందరూ చూస్తుండ గానే కూలింది .మేస్త్రీవచ్చి కింద కూలిన స్లాబు ను తీసు మళ్లీ వేశాడు. ఈ విధంగా ఉంది పనుల వ్యవహారం అంటున్నారు కోట్ల రూపాయలతో చేస్తున్న డ్రైనేజి పనుల క్వాలిటిని చూడవలసిన క్యూ,సి అధికారులు కూడ తలొంచి దొడ్డిదారిలో నడుస్తున్నారా? అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికి పనులను పరిశీలించక పోవడం ఆశ్చర్యం కలుగుతుంది.

## బాధిత కుటుంబానికి పరామర్శ.



ధైర్యాన్ని చెప్పిన కాంగ్రెస్ నాయకులు.

**మంగపేట ఏప్రిల్ 7, ప్రభాత వార్త** మంగపేట మండలం కమలాపురం గ్రామం లోని టీ డీ పి కాలనీ లో నివాసం ఉంటున్న సముద్రాల స్వాతి వాల్ల అమ్మ సముద్రాల కోమల అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా గా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలాఅండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైన వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,జిల్లా ఎస్ టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య సీనియర్ నాయకులు చింత, పున్నారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బేవర సత్యనారాయణ, నాయకులు నిమ్మల రాంబాబు పడమటింటి శ్రీనివాస్, మిర్యాల గోపాల్ రెడ్డి, భూక్యా రవి, అజ్మీర రాజు, మహిళా నాయకురాళ్లు చింత చంద్రావతి, మిరియాల శైలజ, వడ్లకొండ భాను, ఇనుగాల కవిత, ఊర అనిత, తదితరులు పాల్గొన్నారు

## గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ఐటిడిఏ పిఒ.. చిత్ర మిశ్ర.




**ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 07, ప్రభాత వార్త :** ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (03) దరఖాస్తులను ఐటిడిఏ ఏఒ ఎం రాజ్ కుమార్ కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వి శ్రీనివాస్ ఆఫీస్ మేనేజర్ ఐటిడిఏ, ఏ అనిల్ డిప్యూటీ తహసీల్దార్ ఎస్డిసి ఐటిడిఏ, ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆర్ఐటిఐ ఏటూరునాగారం, వెంకన్న డిప్యూటీ తహసీల్దార్ ఆర్ఒఎఫ్ఆర్, శేషి కుమార్ జూనియర్ అసిస్టెంట్ జిసిసి, మరియు సంబంధిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

## కెవిపిఎస్ పోరాటంతో సమస్యల పరిష్కారం

కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి జన్ను దేవేందర్

**ములుగు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** కెవిఎస్ పోరాట ఫలితంగా భూపాల్ నగర్ గ్రామంలో ఉన్న కొన్ని సమస్యలు పరిష్కారం అయినా యని కెవి పీఎస్ మండల కార్యదర్శి జన్ను దేవేందర్ అన్నారు గ్రామంలో ఉన్న గ్రామది కారులకు మండల అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు నిర్వహించారు అదేవిధంగా గ్రామంలో పేద ప్రజలకు మంచినీటి సమస్య కరెంటు సమస్య రోడ్ల పైన చెత్త చదర ఉండటం వల్ల పేద మధ్యతరగతి ప్రజలు అనేకంగా గతంలో ఇబ్బంది పడ్డారని ఆ సమస్యలు కొన్ని పరిష్కారమైనందున కేవీపీఎస్ మండల కమిటీ నుంచి అభి నందనలు తెలియజేస్తూ ఇంకా గ్రామంలో ఉన్న సమస్యలు గ్రామ సభ నిర్వహించి పరిష్కారం చేయగలరని మండల కమిటీ నుంచి గ్రామ అధికారులకు మండలాధి కారులకు అభినందనలు తెలియజేస్తున్నాం.



## పంచాయితీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి

పెద్దవూర ఏప్రిల్ 7 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకుడు బషీర్ అన్నారు. తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్దవూర మండలం ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా నాయకుడు బషీర్ గారు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి, జీవో నెంబర్ 51 ని సవరించాలి. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. పాత కేటగిరిలన్నింటిని కొనసాగించాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించా లన్నారు. అర్హులైన సిబ్బంది కి ప్రమోషన్లు కల్పించాలన్నారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ., 5 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

## తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల ఆందోళన.

**ఏప్రిల్ 7 ప్రభాతవార్త తిప్పర్తి** తిప్పర్తి వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఆందోళ వ్యవసాయ అధికారుల సర్టిఫికేషన్ తో.. కొనుగోలు చేసిన ధాన్యానికి.. కోతలు పెడుతున్న మిల్లర్లు.క్వింటా ధాన్యానికి రెండు కేజీల తరుగు తీయడంపై రైతుల ఆగ్రహం.పరిశీలనకు వచ్చిన.. నల్లగొండ ఆర్డీవో అశోక్ రెడ్డిని నిలదీసిన రైతులు...రైతులను తరుగు పేరుతో దోపిడీ చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్. చేస్తున్నారు

## ఆర్‌బిఎస్‌కె బృందాల ద్వారా కంటి పరీక్షలు

కాళేశ్వరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌ఎం)-ఆర్‌ఎస్‌కే బృందాల ద్వారా 0నుండి 6సంవత్సరాల చిన్నారులకు కంటి పరీక్షలు మరియు మానసిక, అంగవైకల్యం ఉన్న వారిని గుర్తించడానికి మహదేవపూర్ మండలం అన్నారం గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న మొత్తం 86మంది చిన్నారులకు పరీక్షలు చేసినట్లు తెలిపారు. లోపాలు ఉన్న వారిని గుర్తించి హైయర్ సెంటర్స్‌కి రిఫర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.రవి, డాక్టర్ దీప్తి, రాంమూర్తి, ఫార్మసిస్ట్ సుమన్, ఏఎన్‌ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి పోషణ పక్వాడ కార్యక్రమాలు

కాటారం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

నేటి నుండి ఈనెల 22వరకు పోషణ పక్వాడ కార్యక్రమాలను గంగారం సెక్టార్‌లోని ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించడం జరుగుతుందని గంగారం సెక్టార్ టీచర్స్ అండ్ హెల్పర్స్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.

## స్వామివారికి ప్రత్యేక పూజలు

కాళేశ్వరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారికి ప్రముఖ గాయకులు తల్లూరి నాగరాజు, గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్వతి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రాలతో తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారు మాట్లాడుతూ..మే నెలలో జరగబోయే సరస్వతి పుష్కరాల నేపథ్యంలో శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి చరిత్ర నది పుష్కరాల పైన భక్తి గేయం రాయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్రి శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్**

**-బ్రాహ్మణపల్లిలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్**

మహాదేవపూర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీలో సోమవారం ఏఐసీసీ మరియు టీపీసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మెసినేని కృష్ణారావు, మాజీ ఎంపీటీసీ కాలువ గంగయ్య, మండల మహిళా అధ్యక్షురాలు బండెల సత్తమ్మ, కుంభం పద్మ, కాల్వ మధుకర్, కనుకుంట్ల వెంకటస్వామి, అంబాల సమ్మయ్య, కాల్వ మల్లయ్య, కోట గంగారం పాల్గొని బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీ లో పాద యాత్ర నిర్వహించారు. గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించిన అక్బర్ ఖాన్. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు.. మహాత్మాగాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అనే మూడు సూత్రాల మీద దేశం మొత్తం కార్యక్రమం జరుగుతుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు ఎస్టీ సెల్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతీ రేషన్‌షాపులో ప్రధాని మోడీఫోటో ఏర్పాటుచేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని రేషన్‌షాపుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫోటో ఏర్పాటుచేయాలని జనగామ పట్టణ మాజీ అధ్యక్షుడు వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో జనగామ కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీజేపీ జనగామ పట్టణ మాజీ అధ్యక్షులు పవన్‌శర్మ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం లో కేంద్ర ప్రభుత్వ వాటా ఉన్నందున ప్రతి రేషన్ షాపుల వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఫొటోతో పాటు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని లేని పక్షంలో, జిల్లా వ్యాప్తంగా రేషన్ షాపుల వద్ద ఆందోళనలు చేస్తామన్నారు. ఈవిషయం గ్రీవెన్స్‌లో అదనపు కలెక్టర్‌కు విన్నవించగా స్పందించిన అదనపు కలెక్టర్ డీసీఎస్‌ఓను పిలిచి వెంటనే ప్రతి రేషన్‌షాపులో నరేంద్రమోడీ ఫోటో పెట్టేవిధంగా ఆదేశాలు ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు.

**- బతుకమ్మకుంటను అభివృద్ధిపర్చాలి..:**

జనగామ జిల్లాకేంద్రంలోని బతుకమ్మకుంటను అభివృద్ధి చేయాలని కోరుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో జిల్లాకలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు తుంగ కౌశిక్, జిల్లా టీజీవీపీనాయకులతోపాటు వాకర్స్, మాజీ కౌన్సిలర్ రామచంద్రంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

**- వక్ఫ్‌బోర్డు బిల్లును వెనక్కితీసుకోవాలని నిరసన..:**

కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన వక్ఫ్‌బోర్డు అమెండ్‌మెంట్ బిల్లును వెనక్కి తీసుకోవాలని కోరుతూ జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ ముందు ముస్లిం మైనార్టీ డెవలప్‌మెంట్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎండి. జమాల్‌షరీఫ్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ ముందు వినతిపత్రం పట్టుకుని నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు కార్యక్రమంలో మౌలానా, అబ్దుల్‌హఫీజ్, జమిత్ ఉల్లా, జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# బిజేపి రాజ్యాంగం హక్కులను కాలరాస్తుంది

**-శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు**

**-ఆయిల్ సీడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి**

**-కాటారంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్**

కాటారం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త






ఏఐసిసి, టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు కాటారం మండలకేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో సోమవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమన్నీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి మరియు దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీ విగ్రహాలకి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాఘవ రెడ్డి మరియు శ్రీను బాబు మాట్లాడుతూ..బీజేపీ పాలనలో రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ సమానత్వం హక్కులను కాలరాస్తూ మహాత్మ గాంధీ చూపినటువంటి శాంతి అహింస సిద్ధాంతాలను విస్మరిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని, దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదముతో పెద్ద ఎత్తున ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, అయిత శకుంతల, మాజీ ఎంపిటీసీలు విజయా రెడ్డి, కొసరి భాస్కర్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, కొట్టె ప్రభాకర్, మాచర్ల రాజు, కదారి విక్రమ్, రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌లో ఈదురు గాలులతో కూడిన వర్షం

**పార్కింగ్ చేసిన కారు పై కూలిన చెట్టు**

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్ 7,ప్రభాత వార్త:



మహబూబాబాద్ లో సోమవారం రాత్రి ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. జిల్లాలో విద్యుత్ స్తంభాలు, చెట్లు కులడంతో విద్యుత్ కు అంతరాయం ఎర్పడింది. పట్టణంలోని 9పోర్షన్ ప్రక్కన ఉన్న TS26D1112 నెంబర్ గల 6 కారు పై భారీ వృక్షం విరిగి పడింది.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభ స్థల మును పరిశీలిస్తున్న బి ఆర్ ఎస్ మాజి ఎమ్మెల్యేలు

### సభ సక్సెస్ కార్యకర్తల చేతుల్లోనే ఉంది

### ఎమ్మెల్సీ మధుసుదనా చారి

### మాజీ ఎమ్మెల్యేలు. వొడితల సతీష్ కుమార్

### నన్నపనేని నరేందర్

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*


మండల కేంద్రములో ఒ ప్రవేట్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి మధుసూదన చారి మాట్లాడుతూ 25 ఏండ్ల రజతోత్సవ మహాసభను ప్రతి ఒక్క కార్యకర్త చాలె న్జిగా తీసుకొని సభ సక్సెస్ చేయాలని ఈ సందర్భంగా అన్నారు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద ఈనెల 27 న జరగబోయే భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది వస్తున్న సందర్భంగా స్థానిక మండల నాయకులు కార్యకర్తలు సభ స్థలాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ ఉండాలన్నరు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింత సదానందం రాష్ట్ర నాయకులు శోభన్ బాబు గొల్లె మహేందర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి మాజీ ఎంపీపీ తంగేడ శాలిని మహేందర్ మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ మండల ప్రధాన కార్యదర్శి జూపాక జక్సన్ మండల యూత్ ఉపాధ్యక్షులు ఈర కమలాకర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవుల తిరుపతి జాగృతి మండల అధ్యక్షులు విక్రమ్ గౌడ్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ మండల సీనియర్ నాయకులు దేవేందర్ రావు సాంబమూర్తి గౌడ్ అల్ల కొండ రాజు వెంకటేష్ యాదవ్ ప్రేమ్ సాగర్ రావు చదిరం నాగేశ్వర్ వీరస్వామి జంగం రాజు దుగ్యాని సమ్మయ్య చెవుల కొమురయ్య కమలాకర్ రావు సాతూరి చంద్రమోళి సతీష్ శివాజీ బాబు వేముల శ్రీనివాస్ కోరే రాజ్ కుమార్ వలి పాషా అంబాల రాజ్ కుమార్ మొదలగు బిఆర్ ఎస్ కార్యకర్తలు సభ స్థలాన్ని పరిశించే కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఎస్సారెస్పీ కెనాల్ ఇలా... సాగునీరు పారేదెలా

*నడికూడ, ఏప్రిల్ 7,ప్రభాతవార్త :*

రైతుల పంటలకు సాగునీరు అందించేందుకు గత దశాబ్దాల క్రితం ఎస్సా రెస్పీ నిర్మించారు. కాలువలు మరమ్మతులు చేయించకపోవడంతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందక పంటలు ఎండిపోతూ రైతులు నష్టపోతున్నారు.ఎస్సా రెస్పీ కెనాల్ కు ఇరువైపులా జంగల్ కటింగ్, మరమ్మతు పనులు చేయకపోవడంతో అధ్వానంగా మారింది. ఎస్సా రెస్పీ కెనాల్ ద్వారా నీరు విడుదల చేసి గ్రామాలలోని ఉపకాల్వల ద్వారా సాగు నీరు అందించడం జరుగుతుంది. అయితే సంబంధిత అధికారులు పట్టించుకొని ఈ కాలువలో జంగల్ కటింగ్, పూటికతీత పనులు చేయించకకపోవడంతో కాలువ ఇరువైపులా ఏపుగా పెరిగిన పొదలు కాలువలో పారే నీటికి ఆటంకంగా మారుతున్నాయి.ఏపుగా పెరిగిన పొదలతో కెనాల్ ఇలా ఉంటే చివరి ఆయకట్టు వరకు నీరు పారేదెలా ఎలా అని రైతులు వాపోతున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా ఈ పరిస్థితి ఇలానే ఉంటుందని రైతులు చెబుతున్నారు.





# ఆరోగ్య నియమాలు సక్రమంగా పాటించాలి

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ హాజరై మాట్లాడుతూ.. ఆరోగ్య నియమాలు సక్రమంగా పాటించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాగించవచ్చని, అనారోగ్యానికి కారణం అయ్యే పొగాకు, గుట్కాలు, సిగరెట్లకు దూరంగా ఉండాలని, వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉన్నప్పుడే వ్యాధులు దరిచేరవని అన్నారు. అనంతరం ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రావర్ల రాజ్ కుమార్, ఫార్మాసిస్ట్ రాజమణి, మునెమ్మ, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.




# ఇంజనీర్ అధికారులు ఏంఓ, ఎంబీ లు సకాలంలో సమర్పించాలి

### మన ఊరు మనబడి, మనబస్తీ మనబడి అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 7 ప్రభాత వార్త :*

మన ఊరు మనబడి, మన బస్తి మనబడి పథకం కింద మంజూరైన పనుల సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన ఏంఓ, ఎంబీ లు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు సకాలంలో సమర్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో మన ఊరు మనబడి మన బస్తీ మన బడి పథకం కింద మంజూరు అయినా పనులు పెండింగ్ సమస్యలపై సంబంధిత ఇంజనీర్ శాఖల అధికారులు, ఎంఈవోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ సత్య శారద, డిఆర్వో విజయలక్ష్మి , జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్లు తో పాటు ముఖ్య అతిథిగా పాల్గొని!!ఏంఓ ఎంబీ పనుల పెండెన్సీ పై సమీక్ష సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మన ఊరు మనబడి కింద మంజూరు అయిన పనుల వివరాలు అడ్మినిస్ట్రేషన్ మంజూరు పూర్తి వివరాలతో ఎంబిలు సమర్పించవలసిందిగా ఎంఈఓ లు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఇఈ ఇజ్జగిరి, ఆర్ అండ్ బి ఈఈ, సంబంధిత శాఖల అధికారులు స్కూల్ హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.






# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### తహసీల్దార్ గిరిబాబుధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని తహసీల్దార్ గిరిబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కాసర్ల కుమారస్వామి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని, గ్రేడ్ "ఏ" రకం వరి ధాన్యానికి క్వింటాకు రూ.2,320, "సి" గ్రేడ్ ధాన్యానికి రూ.2300, సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ కార్యదర్శి శంకరయ్య, ఏవో శైలజ, వెంకటరమణ రెడ్డి, సెంటర్ ఇంచార్జ్ లింగయ్య, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# కేఎంసి మెస్ వర్కర్లకు జీతాలు వెంటనే చెల్లించాలి.!

### జిల్లా మంత్రి కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ చేసిన డిఎంఈ

### జిల్లా మంత్రి కలెక్టర్ గత హామీల మేరకే వేతనాలు చెల్లించాలి

### మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త :*

కాకతీయ వైద్య కళాశాల మెన్స్, ఉమెన్స్ హాస్టల్ లో పనిచేస్తున్న వర్కర్లకు జిల్లా మంత్రి, కలెక్టర్ గత హామీలను లెక్కచేయకుండా 9 నెలల నుండి ఇప్పటివరకు వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు(డిఎంఈ) నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ 86 మంది కార్మికుల ఉసురు పోసుకుంటున్నరని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కెఎంసి గేటు ఎదురుగా మెస్ వర్కర్లు చేస్తున్న సమ్మె కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... విధి లేని పరిస్థితి లో 86 మంది కార్మికులు నేటి నుండి సమ్మె ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో సాక్షాత్తూ దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ఫిబ్రవరి 19 న డిఎంఈ హైదరాబాద్ కు ఫోన్ చేసి వర్కర్ల జీతాలు వెంటనే చెల్లించాలని ఆదేశించారు. అయినప్పటికీ వీరికి ఇప్పటి వరకు 9 నెలల వేతనాలు చెల్లించకుండా మంత్రి ఆదేశాలను కూడా బేకదర్ చేస్తూ, దుర్మార్గంగా డిఎంఈ వ్యవహరించడం చాలా బాధాకరం అన్నారు. అంతేకాకుండా హన్మకొండ జిల్లా కలెక్టర్ సమ్మె శిబిరం వద్దకు వచ్చి మీకు రావలసిన వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పి, నెల రోజులు గడిచిన ఇప్పటివరకు కార్మికుల వేతనాలు చెల్లించలేదని కార్మికులు తీవ్ర దూర్భాల జీవితాలను గడుపుతూ ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కాకతీయ వైద్య కళాశాల మెన్స్ ఉమెన్స్ హాస్టల్ వర్కర్స్ కు 9 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వర్కర్లు కోరుతున్నారు.



జనగామ వార్త

## ప్రజాసమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అలాగే సీఎం ప్రజావాణి దరఖాస్తులను తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద పలు సమస్యలపై అందించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా పలు మండలాలకు చెందిన బాధితులనుంచి దరఖాస్తులను స్వీకరించారు. అందులో భాగంగా 43దరఖాస్తులను ఆయా సంబంధిత శాఖలకు అందించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో గోపిరామ్, డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమంతనాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే మద్దతు ధర

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*బచ్చన్నపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :*

ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యంను ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్‌తో కలసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యమును తక్కువ ధరకు దళారుల పాలు



చేయకుండా ప్రభుత్వకొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి విద్యాకర్‌రెడ్డి, ఏఈఓ రాజు, సీఈఓ కాశబాలస్వామి, బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, రమణారెడ్డి, చంద్రారెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి, జితేందర్ రెడ్డి, ముసిని రాజు,కొనేటి స్వామి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, ఆగారెడ్డి, మట్టి బాలరాజు, పిన్నింటి నారాయణరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ బేజాడి సిద్దులు పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం

*తరిగొప్పుల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :*

ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని మండల పరిధిలోని బొంతగట్టునాగారం, బొత్తల పర్రె గ్రామాలలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్రను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల్ ఇంచార్జ్ పిన్నింటి నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానవరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని, కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ప్రధానమంత్రి మోడీ మౌనం వహించడం వల్ల కాంగ్రెస్ పార్టీ



జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు కార్యకర్తలకు పాదయాత్రల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న రాజ్యాంగాన్ని కూనీ చేసేందుకు సిద్ధమవుతున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజల బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రుంగి శివకుమార్, వగలబోయిన కృష్ణ, ఇంద్రారెడ్డి, దాసు, చంద్రయ్య, కలవరాజు, యాకుబు, అరుణ్ రెడ్డి, నవీన్ కుమార్, బత్తుల వెంకటేష్, గోరంతల వీరన్న, గొలుసుల రాజు, నర్సింలు, సమ్మయ్య వివిధ గ్రామాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు సీపీఎం మహాధర్నా

**- అండర్‌పాస్ బ్రిడ్జినిర్మాణం చేపట్టాలని డిమాండ్**

**- ప్రమాదం అని తెలిసినా ఆలోచిద్దాం అనడం సమంజసం కాదు**

*జనగామ టౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :*

అధికారులు అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం విషయమై స్పష్టమైన ప్రకటన చేయకుంటే నేషనల్ హైవేను వందలాదిమంది ప్రజలతో దిగ్బంధిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాపర్తి రాజు తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలోని బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్‌పై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బాణాపురం ఇందిరమ్మ కాలనీ సిపిఎం దీక్షల శిబిరం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు వందలాది మంది సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాదయాత్ర నిర్వహించి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళాకారులు డప్పు చప్పులు కోలాట నృత్యాలతో పాదయాత్రను పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎండను సైతం లెక్కచేయకుండా సిపిఎం శ్రేణులు ఎర్రజెండాలతో కలెక్టరేట్ ప్రాంతాన్ని ఎరుపెక్కించారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సంబంధిత ఎన్‌హెచ్ అధికారులతో ధర్నా వద్ద మాట్లాడించారు. ఎన్‌హెచ్ అధికారులు మాట్లాడిన తీరు అభ్యంతరకరంగా ఉండడంతో సిపిఎం శ్రేణులు తీవ్రంగా మండిపడ్డారు. దీంతో జిల్లా కలెక్టరేట్ చాంబర్‌లో ఉన్న జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఇతర ఉన్నతాధికారులతో సిపిఎం ప్రతినిధి బృందం చర్చలు జరిపి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో చర్చించుకొని మూడు రోజులలో సిపిఎం చేపట్టిన దీక్షాశిబిరం వద్దకు వచ్చి ప్రకటన చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ధర్నాశిబిరం వద్ద ఎన్‌హెచ్ ఏఈ వెంకటేష్ ప్రజల సమక్షంలో మాట్లాడి తెలియజేశారు.

**- ప్రమాదస్థలం అని తెలిసినా ఆలోచిద్దామనడం సమంజసం కాదు...:**

కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ అధికారుల అనాలోచిత నిర్ణయం ఫలితంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద 72 రోజుల నుండి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ క్రమంలో సంబంధిత ప్రభుత్వ ఉన్నత అధికారులకు



స్థానిక ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే ఎంపీలకు తెలియజేసినప్పటికీ కనీసం పట్టించుకోకపోవడం ప్రజల పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు నేషనల్ హైవే అథారిటీ డిఈ బాధ్యతారాహిత్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా మాట్లాడడం మానుకోవాలన్నారు ప్రమాద స్థలం అని గుర్తించినప్పుడు ఆలోచించుతామని మాట్లాడడం సమంజసం కాదన్నారు ప్రజలు చనిపోతేనే ప్రమాద స్థలమని గుర్తిస్తారా అని నిలదీశారు నిత్యం రద్దీగా వివిధ గ్రామాలకు లింకు రోడ్డుగా ప్రధాన రహదారిగా ఉన్నటువంటి ఈ రోడ్డు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని సుమారు పదివేల మంది ప్రజలకు అండర్ పాస్ బ్రిడ్జి ఉపయోగ పడుతుందన్నారు. అభివృద్ధి ప్రజలకు ఉపయోగపడేలా తగిన ప్రణాళిక రూపొందించాలి జాతీయ రహదారులు నిర్మాణం చేస్తున్నప్పుడు స్థానిక ప్రజలకు ఆటంకం లేకుండా రోడ్లు నిర్మాణం చేసేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు బాధ్యతారాహిత్యంగా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వలన ప్రజలకు తీరని నష్టం జరుగుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని సంబంధిత అధికారులు వాస్తవాలను గ్రహించాలని అన్నారు. అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం జరిగేంతవరకు ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసే అంతవరకు సిపిఎం పార్టీ ప్రజా ఆందోళనలు కొనసాగుతాయని పేర్కొన్నారు ఈనెల 11వరకు దీక్షాశిబిరం వద్దకు వచ్చి జిల్లా ఉన్నత అధికారులు స్పష్టమైన ప్రకటన చేయకపోతే జాతీయ రహదారిని వందలాది మందితో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి సుంచు విజేందర్ బోడ నరేందర్ భూక్య చందు నాయక్, చిట్యాల సోమన్న, అజారుద్దీన్ బిట్ల గణేష్, సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్నె వెంకటమల్లయ్య, పల్లెర్ల లలిత, మంగ బీరయ్య, బొట్ల శ్రావణ్, బూడిద ప్రశాంత్, పాము కుంట్ల చందు, ధరావత్ మహేందర్, భూనాద్రి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో మదర్స్‌ల్యాండ్ పాఠశాలకు చోటు

నర్సంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో మదర్స్‌ల్యాండ్ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆదివారం తెలుగుబుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ చీఫ్ కో ఆడిటర్ తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు టీ.వీ అశోక్ కుమార్ కన్వీనర్ మాస్టర్ ఎండి యాకుబ్ పాషా వరంగల్ జెమిని టాకీసీస్ ఆపోజిట్ ఏవివి కాలెజ్ గ్రౌండ్స్‌లో నిర్వహించగా ముఖ్య అతిథిగా సీపీ వరంగల్ సన్ ప్రీత్ సింగ్ పాల్గొని కరాటే పోటీల్లో పలు జిల్లాల కరాటే మాస్టర్లు 572 వందల మంది కరాటే విద్యార్థులు నాన్ స్టాఫ్ రెండు గంటలు పాల్గొనగా నర్సంపేట మదర్స్‌ల్యాండ్ హైస్కూల్ కరాటే షేక్ జానీ మాస్టర్ విద్యార్థి నాడెం తేజ కటాస్ ఈవెంట్స్ విభాగంలో నాన్ స్టాఫ్ రెండు గంటల ప్రాక్టీస్ అత్యంత ప్రతిభ కనబరిచి మాస్టర్ జానీని విద్యార్థి నాడెం తేజను మదర్స్ ల్యాండ్ హైస్కూల్ చైర్మన్ పీ.రమేష్, ప్రిన్సిపాల్ పీ.నవిత, ఉపాధ్యాయ బృందం అభినందించారు. వీరికి శిక్షణ ఇచ్చినటువంటి మదర్స్‌ల్యాండ్ హైస్కూల్ కరాటే కోచ్ షేక్ జానీ మాస్టర్‌కి బెస్ట్ కోచింగ్ అవార్డు, తెలుగు బుక్ ఆఫ్ ఓల్డ్ రికార్డు ఆవార్డింగ్ రావడం సంతోషకరమని చైర్మన్ అన్నారు.

# నర్సంపేట వార్త

## కమ్యూనిస్టు యోదుడు నర్సయ్య మృతి పలువురి నాయకుల ఘన నివాళి

నల్లబెల్లి, ఏప్రిల్ 7. ప్రభాతవార్త



కురు వృద్ధుడు సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ అనుచరుడు నల్లబెల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుండాల నర్సయ్య(96) సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆ మృతుని కుటుంబాన్ని వివిధ పార్టీల నాయకులు, రాజకీయ ఉద్దండులు పరామర్శించి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వరంగల్ మాజీ ఎంపి పసునూటి దయాకర్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి లీగల్ సెల్ జిల్లా సీనియర్ నాయకుడు నీల శ్రీధర్‌రావు, సిపిఎం పార్టీ నాయకులు కడియాల వీరాచారి ,మనోహర్ తదితరులు మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. కమ్యూనిస్టు యోదుడు గుండాల నర్సయ్య మృతి నల్లబెల్లి గ్రామానికి పరిసర గ్రామాలకు తీరని లోటని వారు గుర్తు చేశారు. నాటి మాజీ ఎమ్మెల్యే ఓంకార్‌కు సన్నిహితంగా ఉన్న నర్సయ్య పలు ఉద్యమాల్లో పాల్గొనడంతో పాటు రైతు కూలీలకు కూలి రేట్లు పెంచడం కోసం ఉద్యమించిన నాటి స్మృతులను వారు గుర్తు చేశారు. శవయాత్రలో బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఎం, ఎంసిపిఐయు నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త




ప్రతి ఒక్కరు తమ యొక్క వ్యక్తిగత ఆరోగ్యం పట్ల ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిని డా.సరోజ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాదికారిని మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం తీసుకునే ఆహారం మూలంగా వ్యాదుల వ్యాప్తి చెందుతున్నాయన్నారు. పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు శరీరాన్ని శుద్ధి చేసుకుంటూ నడవటం, యోగాసనాలు వేయడంతో పాటు అప్పుడప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ఇబ్బందులు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్లు ఎస్తేరు, హేమలత, ఫార్మసిస్టు లీలారాణి, సూపర్‌వైజర్లు రామ్మేల్, ఈర్య, సువార్త, సిబ్బంది సురేందర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**-జయముఖి కళాశాల ఆధ్వర్యంలో....**

కాగా స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకులంలో అవగాహన చేపట్టి విద్యార్థులకు రచన, ప్రదర్శనలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అనంతరం వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్‌రావు, జయముఖి ఇన్సిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే ఆత్మస్థయిర్యాన్ని పెంపొందిస్తుంది

దుగ్గొండి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

కరాటే ఆత్మస్థయిర్యాన్ని పెంపొందిస్తుందని స్పార్క్ టెక్నో పాఠశాల చైర్మన్ పోతరాజు రవి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం పాఠశాలలో వివిధ కరాటే బెల్టులు విద్యార్థులు పొందగా ఘనంగా సనానమనించారు. తెలుగుబుక్ ఆఫ్ వరల్డ్ స్పార్క్ టెక్నో స్కూల్ విద్యార్థులు జూరి చీఫ్ ఆడిటర్ వరల్డ్ రికార్డు సీపీ అశోక్‌కుమార్ కన్వీనర్ మాస్టర్ ఎండి.యాకుబ్‌పాషా వరంగల్ ఏవీవీ కళాశాల ఆవరణంలో నిర్వహించగా సీపీ వరంగల్ సన్ ప్రీత్‌సింగ్ పోతరాజు త్రిషిక, సాయి, అరవింద్, గణపతి, సాయి, శివ, చరణ్, చాంద్ కటాస్ ఈవెంట్ విభాగంలో ప్రతిభ కనబర్చిరు. పోతరాజు త్రిషిక ప్రతిభ కనబర్చి సీపీ సన్ ప్రీత్‌సింగ్ సీపీ అశోక్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోతరాజు అనిత, కరాటె మాస్టర్ దిడ్డె



## సాగు నీరు లేదని చింతించకండి

నర్సంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



రబిలో వేసిన వరిపంటలకు సాగునీరు లేదని రైతులు చింతించవద్దని మండల వ్యవసాయాధికారి కృష్ణకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని గురిజాల గ్రామంలో వరి పంటలను పరిశీలించారు. ఈ సంవత్సరం వేసవిలో మండలంలో 5600 ఎకరాలలో సాగు అయిందని ప్రస్తుతం వరి పంట పాలుపోసుకునే దశ నుంచి గింజ గట్టిపడే దశలో ఉందన్నారు. ఇప్పటి నుండి మూడు నుంచి నాలుగు తడువల నీరు ఉంటే వరి కోత దశకు వస్తుందన్నారు. డివిజన్‌లోని పాకాల, మాదన్నపేట చెరువుల్లో ఉన్న నీరు మరో 30 రోజులు వరి పంటలకు అందుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు. ఆయనతో పాటు ఏఈవో, పలువురు రైతులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

నర్సంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మద్యం తాగి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తప్పవని సిఐ రమణమూర్తి తెలిపారు. సోమవారం వాహనాల తనిఖీల్లో భాగంగా నెక్కొండ మండలం అమీన్‌పేట గ్రామానికి చెందిన మాలోతు దేవేందర్, నరనసంపేట కుమ్మరి కుంటకు చెందిన చతరసి సురేష్ అనే వ్యక్తులపై కేసు నమోదు కోర్టులో హాజరు పరిచి మూడు రోజుల జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమాన విధించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే ముందు తగిన భద్రత చర్యలను పాటిస్తూ లైసెన్స్, ఆర్సి, ఇన్స్యూరెన్స్, హెల్మెట్, సీటుబెల్టు ధరించాలన్నారు. ముఖ్యం మద్యం తాగి వాహనాలు నడిపితే వారిపై కేసులు నమోదు చేయబడుతాయని ఆయన పేర్కొన్నారు.

## ఇందిరమ్మ గృహాలకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

నర్సంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మండలంలోని పర్శునాయక్‌తండాలో ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా ఇందిరమ్మ గృహాలను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రాజేష్, హౌసింగ్ డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విలువల బడి కార్యక్రమం ప్రారంభం

నల్లబెల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవారనత



జెడి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండలంలోని నారక్కపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విలువల బడి అనే కార్యక్రమాన్ని సోమవారం పాఠశాల ప్రధానో పాధ్యాయుడు జీ.సదానందం అధ్యక్షతన ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జెడి ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కవితారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ పాఠశాల సమయనంతం విద్యార్థులకు సమాజంలో ఎలా నడుచుకోవాలి, పెద్దలతో మర్యాదగా మాట్లాడేవిధంగా విలువలతో కూడిన కార్యక్రమాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు చెడు సావాసాలు చేయకుండా సెలఫోన్, ఆన్‌లైన్ ఆటలపై మక్కువను తగ్గించి పలుకుబడి బాటలను సమాజంలో జరిగే పరిణామాల నివారణకు సంబంధించి అవగాహన కల్పిస్తారని ఆమె పేర్కొన్నారు. విలువల బడి కార్యక్రమం కొనసాగే అన్ని రోజులు విద్యార్థులకు స్నాక్స్ ఉచితంగా అందజేసానతరన్నారు. నీతి కథలు, దేశ భక్తి గేయాలు సూక్తులు, తెలుగు పదాలతో పాటు ఇంగ్లీష్, గణితంలో ప్రాథమిక అంశాలను నేర్పబడుతాయన్నారు. వారానికి ఒక రోజు పిల్లలతో ఒక నీతి కథను నాటికగా ప్రదర్శింప చేపిస్తారన్నారు. శరీర పరిశుభ్రత ఆరోగ్యపు అలవాట్లను క్రమశిక్షణగా నేర్పించబడుతాయన్నారు. అనంతరం నోట్‌పుస్తకాలు, పండ్లు, బిస్కెట్లు, విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన జేడి ఫౌండేషన్ నిర్వాహకులకు ఉపాధ్యాయ సిబ్బంది గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ తో పేదవాడి కళ్ళల్లో ఆనందం చూశా

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**చంద్రమోళి ఇంట్లో ఎమ్మెల్యే**

**భోజనంతో ఆనందం వ్యక్తం**

**చేసిన గ్రామస్తులు**

*భూపాలపల్లి రూరల్, మార్చి 07, ప్రభాతవార్త:*



పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని ఆజంనగర్ అటవీ గ్రామంలోని నాయకపు పోడు గిరిజన తెగకు చెందిన తోట చంద్రమోళి సరిత దంపతుల ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే నేలపై కూర్చుని భోజనం చేశారు. అంతకుముందు చంద్రమోళి కుటుంబ యోగక్షేమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం పంపిణీ తో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని ఎమ్మెల్యే అన్నారు. ఆజంనగర్ గ్రామంలో మొదటిసారి స్వయంగా సన్నబియ్యం లబ్దిదారుడి ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. భోజన అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ చంద్రమోళి సరిత కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి రూరల్ మండలం అధ్యక్షుడు రామచంద్రయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లూరి మధు ,బుర్ర కొమురయ్య, అప్పం కిషన్ జిల్లా,మండల అధికారులు, కాంగ్రెస్ నేతలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

## శివాలయ పునర్నిర్మాణానికి వెల్లువెత్తుతున్న విరాళాలు

**రంగాచార్యులు రూ ॥6000 లక్ష విరాళం**

**దైవభక్తిని చాటుకుంటున్న దాతలు**

*చిట్యాల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :*



మండలంలోని నవాబుపేట గ్రామంలో నిర్మిస్తున్న శివాలయం నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి పెద్ద మొత్తంలో విరాళాన్ని అందజేసి తమ దైవభక్తిని చాటుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం గ్రామానికి చెందిన లక్షణాచార్యులు (మూ కయ్య) చిన్న కుమారుడు రంగాచార్యులు రూ116000 విరాళాన్ని అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు శివాలయ పునర్నిర్మానానికి దాతల నుండి విరాళాలు సేకరిస్తున్నారు. శివుడి సంకల్పాన్ని ప్రతిబింబించేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఏలేటి రామయ్య పల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఎలేటి రామ్ రెడ్డి జ్ఞాపకార్థం అతని కుమారులు కోడళ్ళు ఏలేటి రాజు ప్రసన్న, శ్రీనివాస్ జమున లు రూ 3 లక్షల విరాళాన్ని అందజేశారు. మండల కేంద్రానికి చెందిన బీరవోలు నిర్మల త్రిలో కేంద్రారెడ్డి దంపతులు రూ 2 రెండు లక్షల విరాళాన్ని అందజేసిన విషయం తెలిసిందే, శివాలయ నిర్మాణానికి దాతల నుండి పెద్ద మొత్తంలో విరాళాలు రావడంతో ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ , దాతలు అందరికీ శివుడి ఆజ్ఞ ప్రసాదించాలని ఆశీస్సులు అందిస్తున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మోతుకూరి నరేష్, బిల్లా సత్యనారాయణ రెడ్డి, మండల రాఘవరెడ్డి, కాల్వ సమ్మిరెడ్డి, బొమ్మ శంకర్, కొక్కుల సారంగం, మోతుకూరి రాజు, చెక్క నరసయ్య, సర్వ శరత్ కుమార్, తీగల నాగరాజు, అనగాని రాజయ్య, తిప్పన వేణి రవి, ప్రధాన అర్చకులు రఘునందన్ దాతలు పాల్గొన్నారు.

## క్రిష్ణకాలనీలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

*భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:*



భూపాలపల్లి పట్టణంలోని 5, 6 వార్డులు క్రిష్ణకాలనీ లో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా బాపూజీ, అంబేద్కర్, భారత రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు ఎమ్మెల్యే పూల మాల వేసి యాత్రను ప్రారంభించారు. యాత్ర అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షి గా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షి గా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ యాత్రలో పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ మాజీ కౌన్సిలర్లు, ముంజల రవీందర్ కురిమిళ్ళ శ్రీనివాస్ ఉడుత సరోజన రాయమల్లు మహేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## జూకల్ గ్రామ యూత్ అధ్యక్షుడిగా శ్రీకాంత్

*చిట్యాల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :*



మండలంలోని జూకల్ కాంగ్రెస్ యూత్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కంచు శ్రీకాంత్ ను నియమించినట్లు మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యక్షులు గా పులి సంతోష్, కోల రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ములు గూరి రాజు, ప్రధాన కార్యదర్శులుగా పొనుగంటి మధు, బుస్స రఘు, తిరుపతి, ప్రచార కార్యదర్శిగా వైనాల రాజ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా ఉరిమిళ్ళ పున్నం చందర్, కోశాధికారిగా ములుగురి రాకేష్, సోషల్ మీడియా ఇన్చార్జి గా పోచంపల్లి రామ్ చరణ్, కార్యవర్గ సభ్యులుగా శ్రీకాంత్, రాజు, అనిల్, శ్రీకాంత్, గణేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అల్లకొండ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సూర్య నరేందర్, గౌరవ అధ్యక్షుడు పో లోజు సంతోష్, సీనియర్ నాయకులు కావటి మల్లయ్య, రేగూరి సమ్మిరెడ్డి, బోయిని రవి, ఆకుల శ్రీనివాస్, కోమల్ రెడ్డి, కోప గాని శివ, గోల్కొండ నాగరాజు, వే లకొండ చిరంజీవి, శ్రీకాంత్, నాగరాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలనీవాసుల సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే

**24 గంటల్లోపే రేషన్ షాపు ఏర్పాటు**

*భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 07, ప్రభాతవార్త :*



భూపాలపల్లి మున్సిపాలిటీలోని కృష్ణ కాలనీ యాదవ నగర్ కాలనీవాసులు గత ఎనిమిది సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రేషన్ షాప్ సమస్యను స్థానిక మాజీ కౌన్సిలర్ ఉడత సరోజన రాజమల్లు చొరవతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే గండ్ర సోమవారం ఉదయం యాదవ నగర్ కాలనీలో రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ఉన్న సందర్భంలో ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి 24 గంటలు గడవక ముందే ఎల్బీనగర్ లో ఉన్న రేషన్ షాపును సాయంత్రం లోపు కృష్ణ కాలనీలో ప్రారంభించారు. దీంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు , మాజీ కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయం ప్రారంభం**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని మొదటి అంతస్తులో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టి గడువులోపు పూర్తి చేయాలని అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకిలాల్, డిఈ శ్రీకాంత్, ఏఈ రాజలింగం తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే ను కలిసిన కేటీఆర్ యువసేన మండల అధ్యక్షుడు తిరుపతి

*చిట్యాల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :*



మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ని కేటీఆర్ యువసేన మండల అధ్యక్షుడు మురహరి తిరుపతి సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మురహరి తిరుపతి ఇటీవల కేటీఆర్ యువసేన మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నీ పరకాలలో ఎమ్మెల్యే నివాసములో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని నాయకులు కార్యకర్తలకు విధేయుతగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తిరుపతిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు పిట్ట సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, మండల యువజన అధ్యక్షుడు తౌటం నవీన్, సీనియర్ నాయకులు పాంద్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, దామెర రాజు, నాయకులు గుండు నగేష్ తదితరులు ఉన్నారు.

# యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులుగా గాడిపెల్లి చరణ్ గౌడ్

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్7,ప్రభాత వార్త:



మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా గాడిపెల్లి చరణ్ గౌడ్ ను నియమిస్తూ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చరణ్ గౌడ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకారించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, నియోజకవర్గ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భూక్య ఉమ మురళి నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

దుగ్గొండి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు బీపీ, షుగర్, రకనతపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణ సౌకర్యం, మందులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవి కాలంలో ప్రజలకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. భరత్‌కుమార్, హెచ్‌ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మి ఎల్టి స్వప్న, ఏఎన్‌ఎం సరిత, రజిత, బుజ్జమ్మ, కోమల, రహెమాన్, ఆశాలు సునిత, రజిత, కోమల, పావని పాల్గొన్నారు.

# ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభకు తరలిరండి

## తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ

బయ్యారం,ప్రభాత వార్త,ఏప్రిల్ 7.

తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న ఇల్లందులో జరిగే ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభకు అధిక సంఖ్యలో ఆదివాసీలు పాల్గొని విజయవంతం చేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ పిలుపునిచ్చారు .సోమవారం సంబందిత కరపత్రాలను బయ్యారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే 30 తెగలకు న్యాయం జరుగాలంటే ఎస్టీ తెగల వర్గీకరణ జరిగితేనే ఆదివాసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ పరంగా అభివృద్ధి సాదిస్తారని లేనియెడల అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. బయ్యారం మండలంలో అన్ని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు,, చీమల శివ కుమార్, చీమల గోపాల్, దుగారపు సురేష్, చీమల రాజు, తోలేం మురళి, తాటి స్వామీ, సూర్ణపాక వీరభద్రం, పొనక జనార్ధన్, ఈసం మాదవ రావు, కోరం రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

ఖానాపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరి చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని రాగంపేట గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్లకుభూమి పూజచేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి కూడు, నీడ ఇవ్వాలనే సంకల్పంతోనే ఇందిరమ్మ ఇండ్లను సన్నబియ్యం కార్యక్రమాన్ని దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరి అయ్యాయని ఇప్పటి వరకు 200 ఇండ్లకు భూమి పూజలు చేశామని తెలిపారు. రాభోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. ఒకొక్కఇంటికి గాను ఐదు లక్షల రూపాయలు అందిస్తామని ఎస్సీ, ఎస్టీల ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు నాలుగు విడుతలుగా అందిస్తామని అన్నారు. ఏ ఒక్కరు కూడా దళారులను నమ్మవద్దని దళారులకు డబ్బులు ఇస్తే ఇచ్చిన వారిపైనే చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పేదలకు అందిస్తున్న ఉచిత సన్నబియ్యం అందించిన కుటుంబంలో ఖానాపురం మండల కేంద్రానికి చెందిన ముస్తఫా ఇంటి వద్ద ఏర్పాటు చేసిన భోజనాన్ని చేశారు. రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణి చేస్తున్న సన్నబియ్యంతో నిరుపేద కుటుంబాలు ఎన్నో ఆకలితో బాదపడకుండా ఉండటం కోసమే ప్రభుత్వం సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని ఆయన అన్నారు. సన్నబియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులైనా కూడా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ కిరణ్‌కుమార్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్‌రెడినడ, మండల యూత్ అధ్యక్షులు రాజు, హౌజింగ్ డిపార్టుమెంట్ డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి ఎంపిడివో సునిల్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పండితులందరికి పదోన్నతులు కల్పించాలి

## -ఆర్‌యుపిపి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా

మహాదేవపూర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రంలోని దారం రాజబాబు స్వగృహంలో జరిగిన ఆర్‌యుపిపి మండల స్థాయి సర్వసభ్య సమావేశంలో రాష్ట్రీయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పదోన్నతులు పొందిన పండిత సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియచేస్తూ, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా పదోన్నతులు రాకుండా మిగిలిపోయిన పండితులకు కూడా పదన్నోతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తదనంతర తెలుగు బోధకులు దారం రాజబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షునికి ఘన సన్మానం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత పాల్గొని, మాట్లాడుతూ గౌరవ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా లాంటి నాయకులు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తారని, పండితుల పదోన్నతులకై ఆయన చేసిన పోరాటం చరిత్రలో మిగిలిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎల్కటి శరత్, రజిత, ప్రసూన, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

# ఆరోగ్య కార్యక్రమాల అమలు లో జిల్లాను అగ్రభాగనా ఉంచాలి

## డి యం హెచ్ ఓ రవి రాథోడ్

మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్7,ప్రభాత వార్త:



ఆరోగ్య కార్యక్రమాల అమలు లో మహబూబాబాద్ జిల్లాను అగ్రభాగనా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యాధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి ఆరోగ్యం పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, మానవ ఆరోగ్య హక్కును కాపాడేందుకు 1948 ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబడిందనీ అందుకే ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్యదినంగా జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుందనీ ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు ఆందోళనకర స్థాయిలో తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో, మాతా శిశు సంరక్షణ అత్యంత ముఖ్యమైన అంశమని కావున ఈ సంవత్సరం "ఆరోగ్యకర ఆరంభాలు ఆశాజనక భవితవ్యాలు" అనే నినాదంతో ముందుకు వచ్చిందనీ తెలుపుతూ ప్రజారోగ్యానికి ములస్థంభం తల్లి బిడ్డల ఆరోగ్యం, తల్లి బిడ్డల ఆరోగ్యంపై పెట్టుబడులు పెట్టడం కుటుంబాల, ప్రభుత్వాల, నైతిక బాధ్యత మాత్రమే కాదు, సమాన, సుస్థిర, సుసంపన్న భవిష్యత్తు నిర్మాణానికి, మానవ జాతి మనుగడకు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ లక్షీ మ్రనారాయణ డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ ప్రమీల రావు, డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కె.వి.రాజు, సబ్ యూనిట్ అధికారులు రామకృష్ణ, ఇంచార్జ్ డిపిహెచ్‌ఎన్‌ఓ మంగమ్మ, శ్రీనివాస్, ఎన్ హెచ్ ఎం డి పీ ఓ నీలోహన, సౌమిత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## సూర్యాపేట డిఎస్పి కొండం. పార్థసారథి

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్7,ప్రభాత వార్త:

ప్రజలు, బాటసారులు మజ్జిగ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా డిఎస్పి కొండం. పార్థసారథి అన్నారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మచ్చ . వెంకట నర్సయ్య మెడికల్ షాప్ ముందు ఐకా మాజీ చైర్మన్ మచ్చ. శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ! వేసవికాలంలో ఎండలు విపరీతంగా కొడుతున్నందున బాటసారిలకు ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు. అన్ని దానాలలో కెల్లా నీటి దానం చాలా గొప్పది అన్నారు దాహంతో ఉన్నవారికి దాహం తీర్చడం ఎంతో తృప్తిని కలిగిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తల్లాడ. వెంకట రామారావు, మచ్చ. వెంకటనరసయ్య, ఉప్పల. వెంకటేశ్వర్లు, ఉప్పల. నాగేశ్వరరావు, మధు, మురళి, తదితరులు పాల్గొన్నారు.



## సేవలకు గుర్తింపుగా కూలర్ బహుకరణ

నర్సింహులపేట ఏప్రిల్ 7,ప్రభాతవార్త



అత్యవసర సేవలకు గుర్తింపుగా నర్సింహులపేట జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి 199293 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు వంగపెల్లి ప్రసాద్,దివిల మహేందర్ రాజు,సంకపెల్లి సురేష్ రెడ్డి,కాలసాని ప్రభాకర్ రెడ్డి,కొల్లావజ్జుల రామచంద్ర మూర్తి,యదల్ల సురేందర్ రెడ్డి లు మండల 108 అబులెన్స్ సిబ్బందికి వేసవి కాలం దృష్ట్యా కూలర్ ను బహుకరించారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న మాట్లాడుతూ అడిగిన వెంటనే నాతో కలిసి చదువుకున్న తోటి మిత్రులు స్పందించి కూలర్ ను అందించడం గర్వంగా ఉందన్నారు.ఆ సేవల్లో మా బ్యాచ్ కు చెందిన బండపల్లి రవి ఉండడం అభినందించ విషయమని పేర్కొన్నారు.అత్యవసర సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పదవ తరగతి 9293 బ్యాచ్ దాసరోజు అనంతచారి,ఎరనాగి వెంకన్న,మల్లం రాములు,కల్లెడ మధు తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 7



మండలంలోని కోమటిపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ ్మనారాయణ స్వామి దేవాలయం సేవా సమితికి నూతన కమిటీ ఏర్పాటు చేయుటకు గ్రామ ప్రజలు పెద్దలు సోమవారం సమావేశం ఏర్పాటు చేసి అధ్యక్షులుగా షేరు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఉమ్మగాని ప్రభాకర్,కోశాధికారి కొట్టం యాకముర్తి,ఉపాధ్యక్షులుగా ఆరెందుల మహేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,మాజీ సర్పంచులు నీలం యాకయ్య, రావుల మల్లేశం,గ్రామస్తులు మధ్యల బిక్షపతి,పూజారి కొమరయ్య,బోసుల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు...

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

చెన్నారావుపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి పదవీ విరమణ తప్పదని ఎంఇవో సరళ అన్నారు. మండలంలోని జల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు నాగేశ్వరచారి పదవీ విరమణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముందుగా తోటి ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పదవీ విరమణ పొందుతున్న నాగేశ్వరచారి దంపతులకు శాలువాలు పూలమాల జ్ఞాపిక అందించి ఘనంగా సన్మానించారు. అలాగే పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఎంఈవో మాట్లాడుతూ ఉద్యోగుల పనితీరును బట్టి గుర్తింపు లభిస్తుందన్నారు. బదిలీలు, పదోన్నతులు, పదవీ విరమణ సహజమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్మోహన్, వెంకటేశ్వర్‌రావు, సరిత, శైలజ, అశోక్, అనిత, బిక్షపతి, సుభాష్, రాము, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలికి నివాళ్లర్పించిన బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు

నర్సంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన కొయ్యడ విజయలక్ష్మి మృతిచెందగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సోల్తి సారయ్యగౌడ్ నివాళ్లర్పించారు. ఆయనతో పాటు గౌడ వెల్ఫేర్ అసోసియేషన్ బూర అశోక్‌గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్, బీసీ సంక్షేమ సంఘం డివిజన్ కార్యదర్శి సాంబరాతి మల్లేషం, బీసీ నాయకులు దండు గిరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో మాలాదారణ

నర్సంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయలోని అభయాంజనేస్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో హనుమాన్ మాల కార్యక్రమాన్ని శ్రీదుర్గా ప్రసాద్‌స్వామి చేతుల మీదుగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ మాల వేసిన 50 మంది భక్తులు తదుపరి మాల దరించు వారు 41 రోజులు మండల దీక్ష, 21రోజులు అర్ధ మండలం, 11 రోజులు ఏకాదశ దీక్షలను నిష్టగా అంజనేయస్వామికి పూజలు నిర్వహించి స్వామి కృపకు పాత్రులు కావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో బొద్దుల దివాకర్ త్రివేణి, ఆకుల ప్రభాకర్, మల్యాల రాజు, శింగిరికొండ రజిని, స్రవంతి, ఇమ్మడి పద్మ, ఇరుకుల్ల రజిత, కొడకండ్ల కుసుమకుమారి, దుబ్బా శ్రీదేవి, ఆలయగుమస్త దేశి రాము, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## గిరిజన నాయకుల ముందస్తు అరెస్టు

చెన్నారావుపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మండలంలోని పలువురు గిరిజన నాయకులను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఛలో గిరిజన భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లే క్రమంలో చెన్నారావుపేట పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు గిరిజన సంఘం కోఆర్డినేటర్ బోడ మురళినాయక్, దారావత్ సుభాష్‌లను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. శాంతియుతంగా నిరసన తెలిపితె ఇలా అరెస్టు చేయడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటకైనా తమ విధానాలు మార్చుకొని రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులకు ట్రైక రుణాలను వెంటనే విడుదల చేయాలన్నారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణి

చెన్నారావుపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మండలంలోని పత్తినాయక్ తండా గ్రామంలో బాదిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. తండాకు చెందిన బానోతు స్వామి ఇటీవలే అనారోగ్యానికి గురయ్యారు. ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.46వేల చెక్కు మంజూరి అయింది. అట్టి చెక్కును కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్ చేతుల మీదుగా వారికి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రవినాయక్, మాజీ సర్పంచ్ స్వామినాయక్, దారావత్ రాములు, బాలునాయక్, బానోతు బాబు, జాటోతు మహేందర్, మురహరి రవి, కాట తిరుపతి, బీమ, ఇస్లావత్ రాములు, బోడ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ పాఠశాల కిటికిలు ధ్వంసం

దుగ్గొండి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదుల కిటికిలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 5, 6న రెండు రోజులు పాఠశాలకు సెలవులు రావడంతో పాఠశాల ప్రాంగణంలో ఆటలు ఆడుతున్న అపరిచిత వ్యక్తులు తరగతి గదుల కిటికీలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఇలాంటి వ్యక్తులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

# తొర్రూరు వార్త

## 9 నుండి 14 వరకు రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు

నెల్లికుదురు,ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ రంగనాథస్వామి దేవాలయంలో ఈ నెల 9 నుండి 14 వరకు నిర్వహించే రంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దేవాలయ అభివృద్ధి కమిటీ,నెల్లికుదురు గ్రామప్రజలు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దేవాలయంలో నిర్వహించే స్వామివారికి సంబందించిన రోజువారి పూజా కార్యక్రమాలను యావత్తు భక్తులు తెలిపే విదంగా ముద్రించిన కరపత్రాన్ని గ్రామ ప్రజలకు కమిటీ చేతుల మీదుగా ఇంటింటిని సందర్శించి ఆహ్వానిస్తూ పంపిణి చేశామన్నారు.రంగనాథుని దేవాలయంలో అంగరంగ వైభోవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ బాధ్యులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కులను హరిస్తున్న బిజెపి

చిన్నగూడూరు,ఏప్రిల్7,ప్రభాతవార్త



రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులను బిజెపి ప్రభుత్వం హరిస్తుందని డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని తుమ్మలచెరువు తండాలో మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహనీయుల చిత్రపటాలతో జై బాపు, జైభీమ్, జై సమ్మిదాన్ నినాదాలతో ర్యాలీ నిర్వహించగా పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ఒక్కో సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందన్నారు. త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మూల సునితమురళీధర్‌రెడ్డి, బిక్షపతి, సందీప్, బిక్కు, రాజు, రంగన్న, మేగ్య, వెంకటియ, గ్రామ అధ్యక్షుడు రమేష్, మురళి, కిరణ్, యాకుబ్, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుకను అడ్డుకున్న గ్రామస్తులు

అర్ధరాత్రి గ్రామస్థుల ఆందోళన

చిన్నగూడూరు,ఏప్రిల్7,ప్రభాతవార్త

మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఇసుక ట్రాక్టర్‌లను ఆపి ఆందోళన చేపట్టారు. పగలు, రాత్రి సమయం తేడా లేకుండా నిరంతరం రోడ్లపై విపరీతమైన శబ్ధంతో అతివేగంతో ఇసుక ట్రాక్టర్‌లు నడపడంతో తాము ప్రశాంతంగా నిద్రకూడా పోలేకపోతున్నామన్నారు. అర్ధరాత్రి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌లను ఆపి గ్రామస్థులు ఆందోళన చేశారు.



# స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలి

### పరిరక్షణ పాదయాత్ర సభలో ఎమ్మెల్యే మురళీనాయక్

*గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*

మరో రెండు మాసాల్లో రాబోతున్న స్థానిక ఎన్నికలను ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారానికి నాయకులు, కార్యకర్తలు చురుకుగా ముందుకు కదలాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ కోరారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక కన్యకాపరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తొలిరోజుల్లో రాబోయే తరాలకు సుస్థిర పాలన అందించాలనే లక్ష్యంతో జాతిపిత బాపూజీ ఆలోచనలకు అనుగుణంగా బిఆర్‌అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవహేళన చేసే విధంగా వ్యవహరిస్తున్నదని, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలను ఏకం చేసేందుకు నాడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర మాదిరిగానే నేడు ఏఐసిసి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను చేపట్టడం జరుగుతున్నదన్నారు. గ్రామగ్రామాన ఈ పాదయాత్రను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ పదిహేను మాసాల్లో విజయవంతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి పార్టీ శ్రేణులు ప్రజల ముందు చెప్పుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లబ్ధి పొందినవారు మౌనంగా ఉంటుండగా లబ్ధి పొందని వారు ప్రభుత్వాన్ని బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనిని ఎదుర్కోవాలంటే స్థానిక నాయకులు, కార్యకర్తలు చురుకుగా వ్యవహరించాలని, ఇళ్లల్లో కూర్చొని రాజకీయం చేస్తే కలవదని అన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి పేర్లతో జాబితాలు సిద్ధం చేసి వాటిని హైలైట్ చేయాలని సూచించారు. పాదయాత్రలో భాగంగా వీటన్నింటిని కొనసాగించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఐదు దఫాలుగా ఉంటుందని, నిజమైన లబ్దిదారుల ఎంపికకే పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం కింద యువత లబ్ధి పొందేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర విజయవంతం చేస్తామని కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. సమావేశానికి ముందు పట్టణంలోని ప్రధాన రహదారిపై రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. గాంధీజి, అంబేద్కర్ చిత్రపటాలతో పాటు రాజ్యాంగ ప్రతులను ఈ ర్యాలీలో ప్రదర్శించారు. మార్గమధ్యంలోని గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి నినదించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా నాయకులు ప్రదీప్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధు, స్వామి, నరేష్‌రెడ్డి, వీరస్వామి, యాకయ్య, పద్మ, రసూల్ తదితరులు పాల్గొన్నారు.




# సమస్యల సాధనకోసం పంచాయతి కార్మికుల సమ్మె

*గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*

అపరిష్కృతంగా ఉన్న పంచాయతి కార్మికుల సమస్యల సాధన కోసం ఈనెల 19 నుండి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు గ్రామపంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ (సిఐటియు) జిల్లా అధ్యక్షుడు ఎండి మొయినొద్దీన్ తెలిపారు. ఈమేరకు ఆయన పలువురు పంచాయతి కార్మికులతో కలిసి సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ, ఎంపిఓలకు సమ్మెనోటీసు అందజేసారు. ఈ సందర్భంగా మొయినొద్దీన్ మాట్లాడుతూ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించేందుకు బడ్జెట్ కేటాయింపులో నిర్లక్ష్యం చోటు చేసుకుంటున్నదని, ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా గ్రీన్‌ఛానల్ ద్వారా ప్రతినెల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. పంచాయతి కార్మికులకు సంబంధించిన ప్రతి సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

*గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*

ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండను వెంటనే నిలిపివేయాలని ఎఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సిద్దబోయిన జీవన్ డిమాండ్ చేసారు. స్థానిక న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఎఐకెఎంఎస్, ఎఐకెఎంకెఎస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 20న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సదస్సు, ప్రదర్శనకు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా సంబంధిత వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సహజ అటవీ సంపదను, ఖనిజాలను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టడం కోసమే ఆదివాసీలపై ఈ మారణకాండ కొనసాగిస్తున్నారని ఆరోపించారు. దీనిపై సుప్రీంకోర్టు సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపించాలన్నారు. అడవులపై పూర్తి హక్కులు ఆదివాసీలకే దక్కాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లా నాయకులు పడిగ శ్రీను, జోగ రణధీర్, సోమ్లా, బిక్కు, నారాయణ, బాబు, శ్రీను, యాలం జంపయ్య, మునేందర్, రాంచంద్రు పాల్గొన్నారు.




# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

*గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద మంజూరైన సిసిరోడ్డు నిర్మాణ పనులను మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఇందుకొరకు ప్రతిఒక్కరు సహకరిస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజాప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. గ్రామపంచాయతి పరిధిలో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ.35 లక్షలతో సిసి రోడ్లతో పాటు సైడ్‌డ్రైయిన్‌ల నిర్మాణాలు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్‌పార్టీ జిల్లా, మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.






# గూడూరులో పోలీసుల వాహనాల తనిఖీ

*గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*

గూడూరు బస్టాండ్ సెంటర్‌లో సోమవారం రాత్రి స్థానిక పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. జాతీయ రహదారిపై నర్సంపేట, మహబూబాబాద్ ప్రాంతాలకు వెళ్లే వివిధ వాహనాలు ఆపి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు కూడా నిర్వహించారు. ఎస్ఐ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ నిబంధనలకు లోబడి వాహనాలను నడపాలని, అవసరమైన అన్ని డాక్యుమెంట్లు వాహనాల వెంట ఉంచుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖీలో పిసిలు అమృతో పాటు పలువురు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి మాజీ ఎంపిపి పరామర్శ

*గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*

గూడూరు శివారు వద్దెరగూడెం ప్రాంతానికి చెందిన నిరుపేద నూర వెంకటయ్య సోమవారం మృతి చెందగా మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతు ఆర్థికసాయమందించారు. మాజీ ఎంపిపి వెంట కన్నబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



**సిసిరోడ్డు పనులు ప్రారంభం....**

గూడూరులోని శివాలయం వెనక వీధిలో సిసిరోడ్డు మరమ్మతుల పనులను సోమవారం మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ ప్రారంభించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, ఉపాధ్యక్షుడు పెసరి శివ, అయిలబోయిన సమ్మక్క, కన్నబోయిన వెంకన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం

*కేసముద్రం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*

కేసముద్రంలో సోమవారం బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నాయి. పార్టీ అధిష్టానం మేరకు ఈనెల 6 నుండి 12 వరకు ఈ ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సోమవారం కేసముద్రంలో కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జ్యోతిరావుపూలే సెంటర్‌లో బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ బిజెపి జెండాను ఎగురవేసారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో కూడా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి జెండాలు ఎగురవేసారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తుంపిళ్ల శ్రీనివాస్, చెల్లగొల్ల వెంకటేష్, పొదిల నర్సింహారెడ్డి, ఓలం శ్రీనివాస్, రామడుగు వెంటాచారి, గాంతి వెంకట్‌రెడ్డి, బోనగిరి ఉపేందర్, వేముల సతీష్, లింకలపల్లి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రాములు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్,ఏప్రిల్ 7,(ప్రభాత వార్త):

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవేసవికాలం నేపథ్యంలో క్షేత్రస్థాయిలో త్రాగునీరు సరఫరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ నమోదు వివరాలను ప్రత్యేక అధికారులు పరిశీలించాలన్నారు. కురవి మండలం, రాజోలు గ్రామానికి చెందిన తాటిపాముల వర్ధయ్య తన భార్య ఉపాధి హామీ పనులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు చనిపోయిందని ప్రభుత్వం నుండి ఏదైనా ఆర్థిక సహాయం చేయాలని దరఖాస్తు చేసారు. గూడూరు మండలం, ఏపూరి గ్రామానికి చెందిన బానోతు చందు మండలంలో అక్రమంగా ఫంక్షన్ హాలు నిర్మించారని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేశారు.జిల్లాలోని



ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, రాజీవ్ యువ వికాసం పథకం లో ప్రాధాన్యత కల్పించాలని, గిరిజన జర్నలిస్టు పిల్లలకు ఈఎంఆర్ఎస్ పాఠశాలలో విద్య కల్పించాలని దరఖాస్తు చేశారు.ఈ ప్రజావాణి లో రెవెన్యూ విభాగానికి చెందిన దరఖాస్తులు (37), డి ఆర్ డి ఏ (5), వ్యవసాయం, (3) బీసీ వెల్ఫేర్ (2), పంచాయతీరాజ్ (4), ఇలా వివిధ విభాగాలకు చెంది చెందిన మొత్తం (75) దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, బీసీ వెల్ఫేర్ అధికారి ఎం.నరసింహాస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డివిహెచ్ఓ డాక్టర్ బి.కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, డిహెచ్ఓ జి.మరియన్న డిపిఓ హరిప్రసాద్, డిడబ్ల్యూఓ దేశీ రామ్, మెప్మా పీడీ విజయ, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిడబ్ల్యూఓ ధనమ్మ, ఏడి మైనింగ్ వెంకటరమణ, మత్స్యశాఖ అధికారి వీరన్న, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి,ఏడి రాజేశం, ఉపాధి కల్పన అధికారి రజిత, ఈడబ్ల్యూఐడిసి డిఈ అరుణ్ కుమార్, మైనారిటీ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేటర్ ఈడి శ్రీనివాస్, ఎల్డిఎం మూర్తి, డిఎం మార్కెటింగ్ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్,అన్ని మండలాల నుండి ఉప తహసిల్దార్ లు, మున్సిపల్ మేనేజర్లు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అనే దృష్టితో ప్రతీ దరఖాస్తుదారులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట సమయంలో స్పందించాలని సూచించారు. ప్రజలు అధికారులను నేరుగా కలిసే వేదిక ప్రజావాణి అని పేర్కొంటూ, ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగ జీవితానికి ఆశీర్వాదం అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా కంటి పరీక్షలు

## -జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్

కాటారం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో 0నుండి ఆరేళ్లలోపు పిల్లలలో కంటి సమస్యలను మరియు మానసిక సమస్యలను గుర్తించేందుకు జాతీయ ఆరోగ్య మిషన్ కింద రెండు కార్యక్రమాలు సోమవారం జిల్లా వైద్యశాఖ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్. మధుసూదన్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడిలో చిన్నారులకు బాలామృతం, కోడిగుడ్లను ప్రభుత్వము సరఫరా చేస్తుందని, చిన్నారుల్లో సైతం ఎక్కువ శాతం నేత్ర సమస్యలు, మానసిక సమస్యలు వస్తున్న నేపథ్యంలో ఈ పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. బాల్స్ స్వస్థ కార్యక్రమం ఆర్‌బిఎస్‌కే ద్వారా కంటి పరీక్షలు మరియు మానసిక సమస్యల పరీక్షలు ఎదుగుదల చేస్తున్నారన్నారు. శారీరక ఎదుగుదల శక్తి, సామాజిక భావోద్వేగా అభివృద్ధి, మాట, భాష, పిల్లల ఇతర సమస్యలను కూడా గుర్తిస్తారన్నారు. తల్లితండ్రులను 42 ప్రశ్నలను అడుగుతారని, ఒకవేళ సమస్యను గుర్తిస్తే వారికి తగిన చికిత్స అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ మరియు డాక్టర్ ప్రమోద్ కుమార్, ఆర్‌బిఎస్‌కే డాక్టర్ బండి శ్రీనివాస్, డాక్టర్ సుజాత, వైద్య సిబ్బంది మరియు అంగన్వాడీ టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 9దరఖాస్తులు

కాటారం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 9దరఖాస్తులు వచ్చినట్లు కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు తెలిపారు. దరఖాస్తులు వచ్చిన వాటిలో 8దరఖాస్తులు రెవెన్యూకు సంబంధించినవని, ఒకటి మిషన్ భగీరథకు సంబంధించినదిగా పేర్కొన్నారు. కాటారం ఎంపిడీఓ అద్దూరి బాబు, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, ఐకేపి సీసీ బట్టి రతన్ సింగ్, ఆయా శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త సుబేదారి:



వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులపై నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా భద్రకాళి చెరువు పూడికతీత పనులు, భద్రకాళి మాఢవీధుల నిర్మాణ పనుల పురోగతి, జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో జరుగుతున్న అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, బొమ్మెచ్చ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత పనులను వర్షాకాలం కంటే ముందే పూర్తి చేయాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. భద్రకాళి మాఢ వీధుల నిర్మాణంలో ఏవైన ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఇండోర్ స్టేడియం, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్ పూల్ పునరుద్ధరణ పనులు వారంలో ప్రారంభించి నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. నగరంలో రోడ్ల విస్తరణ పనులను త్వరగా పూర్తిచేయాలని, ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి లబ్దిదారుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ప్రజల సందర్శనార్థం కలెక్టర్ పాత భవనాన్ని పునర్వినియోగం కోసం ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా జీవించడం మానవుని హక్కు

## -ప్రపంచ ఆరోగ్య దినోత్సవ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి..

## -సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జయరాం రెడ్డి

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




ఆరోగ్యంగా జీవించడం మానవుని హక్కు అని, ప్రపంచ ఆరోగ్య దినోత్సవ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి తెలిపారు. ఆర్థికంగా వెనకబడిన ప్రజలు ఆరోగ్య సంరక్షణ ఎలాగో తెలియని నిస్సహాయ స్థితిలో ఉంటారని అలాంటి వారికి కనిపించే ఆశాజ్యోతులే ఆశ వర్కర్లు అని సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ కౌన్సిల్ హాలులో సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి మాట్లాడుతూ..న్యూట్రిషన్ ఆహారం తీసుకుంటూ, వ్యాయామం, యోగ లాంటి అలవాట్లను కలిగి ఉంటే రోగాలు దరికిచేరవన్నారు. వేసవిలో పనివేసే ఉపాధి హామీ పని కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు విరివిగా అందించాలని జడ్జి సూచించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.

### కేంద్రం కుట్రలను తిప్పి కొట్టాలి.

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి.

*శాయంపేట, ఏప్రిల్ 7, (ప్రభాతవార్త)*

కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండలంలోని కాట్రపల్లి సాధన పల్లి, రాజుపల్లి గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో కలిసి జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని ఏఐసీసీ ఆదేశాలమేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అనుసరించి అన్ని రంగాల్లో రిజర్వేషన్ల ప్రకారం బడుగు బలహీనర్గాలకు సంక్షేమ ఫలాలు, అవకాశాలు అందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పి, క్రమంగా రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆ కుట్రను తిప్పి కొట్టి రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమని తెలిపారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం సైతం రాజ్యాంగాన్ని అనుసరించి అవకాశాలు కల్పిస్తున్నందున ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లా చక్రపాణి, పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మారెపల్లి రవీందర్,దుబాసి కృష్ణమూర్తి,చిందం రవి, వైనాల ... తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శుల బదిలీల నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి

### ఆకుల రాజేందర్.

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ జిల్లా టిఎస్పిఎస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు పెద్ద సంఖ్యలో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ఐఏఎస్ ను కలెక్టరేట్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్ లో కలిసి పంచాయతీ కార్యదర్శుల బదిలీల నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఒక ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేయాలని చూడడం సరి కాదని పేర్కొన్నారు. ఎనిమిది నెలల క్రితమే సాధారణ బదిలీల్లో భాగంగా పెద్ద సంఖ్యలో పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేయడం జరిగిందని తిరిగి మరల బదిలీలు చేయడం వల్ల కార్యదర్శులు అనేక ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు. పాలకవర్గం ముగిసి ఏడాది గడిచిన పంచాయతీ ఎన్నికలు కాకపోవడంతో చాలాచోట్ల గ్రామాల అభివృద్ధి పనులకు ఆయా గ్రామాల కార్యదర్శులు పెద్ద మొత్తంలో సొంత డబ్బులు ఖర్చు పెట్టడం జరిగిందని వారు వేరే ప్రాంతానికి వెళ్తే వారు ఖర్చుపెట్టిన సొమ్ము వారికి అందడం కష్టమవుతుందని అన్నారు. అట్టి డబ్బును వెంటనే ప్రభుత్వం నుంచి ఇప్పించవలసిందిగా కలెక్టర్ను కోరడం జరిగింది.పంచాయతీ కార్యదర్శుల బదిలీలను టీఎస్టీవోస్ యూనియన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం అని పేర్కొంటూ ఇట్టి విషయాన్ని టీఎస్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి ముజీబ్ ల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బదిలీల నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేలా చూస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇట్టి విషయంపై సానుకూలంగా స్పందించినారని,కార్యదర్శుల యొక్క విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని అన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పతకాల అమలులో అర్హులైన లబ్దిదారులకు పథకాలు అందేలా చూస్తు మరియు గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న పంచాయతీ కార్యదర్శులను ఇబ్బందులకు గురి చేయొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, బదిలీల నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్,పంచాయతీ కార్యదర్శుల ఫోరం కార్యదర్శి ఇంజపల్లి నరేష్, మరియు వారి కార్యవర్గం, పంచాయతీ కార్యదర్శులు ఎం డి రఫీ, వెంకన్న,సురేష్,కృష్ణంరాజు, సౌజన్య, అంజలి,వెంకటేశం, ఉమకేశ్వర్, యాదగిరి, ప్రవల్లిక, లావణ్య ,యాక లక్ష్మి పాల్గొన్నారు.



## ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించుకోవాలి

### వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

### యం.సాయి కుమారి

*ప్రభాతవార్త సుబేదారి:..*

సోమవారం రోజు "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా ప్రభుత్వ బాలుర పరిశీలక గృహములో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.యశస్విని, డెంటల్ స్పెషలిస్ట్ డాక్టర్ భరత్, పరిశీలక గృహం సూపరింటెండెంట్ శ్రీదేవి, గృహ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ "ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామము చేయాలని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆరోగ్యంగా ఉండాలంటే చెడు అలవాట్లకు (ధూమపానం, మత్తు పదార్థాలు లాంటివాటికి) దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడంలో మరియు వ్యాధులను నివారించడంలో ఆరోగ్య అవగాహన చాలా అవసరమని తెలిపారు. బాలురకు ఆరోగ్యంపై అవగాహనతో పాటూ, న్యాయ సేవా సంస్థ యొక్క విధులు, ఉచిత న్యాయవాదిని సమకూర్చుట, బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బాలురకు టూత్ బ్రష్లను మరియు పండ్లనందించడం జరిగింది.




## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను పంపిణి

### పంపిణి చేసిన SRR ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 7*

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో...90 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు SRR ఫౌండేషన్ ఆధ్వర్యంలో షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను పంపిణి చేసSRR ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారుఈ కార్యక్రమం లో



రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ..లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు ..గారె నర్సయ్య, ఐత రామ్ చందర్, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, విల్సోర్ సాయి గౌడ్, చందు రామ్, కోలా సంపత్, ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, నేతవత్ శ్రీధర్స్థానిక నాయకులు అయిన నాగపూరి రాంబాబు, కుందూరు యాదగిరి రెడ్డి, బొడ్డు రంగయ్య, సదా శ్రీనివాస్, పాము మనోహర్, వేల్పుల సుధాకర్, గౌని అఖిల్, నరేష్, దేవేందర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## విత్తన సేకరణ మహోద్యమం ప్రారంభం

*ప్రభాతవార్త సుబేదారి :*

నగరానికి చెందిన పర్యావరణ పరిరక్షకుడు దేశం కోసం ప్రకాష్ సోమవారం రోజున విత్తన సేకరణ మహోద్యమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామకృష్ణ కాలనీలో గల జన శిక్షణ సంస్థాన్ లో శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థి తి.రాకేష్ తమ బంధువుల నుండి చింత విత్తనాలు సేకరించి జన శిక్షణ సంస్థ వరంగల్ డైరెక్టర్ ఎండి కాజా మాసుద్దీన్ గారి ఆధ్వర్యంలో దేశం కోసం ప్రకాష్ గారికి దానం చేశారు. దేశం కోసం ప్రకాష్ మాట్లాడుతూ పట్టణీకరణ నేపథ్యంలో రోజురోజుకు అడవుల శాతం గణనీయంగా తగ్గిపోతుంది. కాలాల్లో (వలికాలంఖి ఎండాకా లంఖి వర్షాకాలం )పెను మార్పులు జరిగి ప్రకృతి సమతుల్యత దెబ్బతిం టుంది. అడవుల శాతం పెంచడానికి విత్తనాలు సేకరించి రాబోయే వర్షాకా లంలో చల్లుతామని తెలిపారు.ప్రజలు విత్తనాలు( మామిడి, నేరేడు, కానుగా, వేప,చింత ,పనస) మొదలైనవి దానం( వితరణ) చేయాల నుకుంటే 880 116 1695 నెంబర్ కి మెసేజ్ లేదా ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థ డైరెక్టర్ కాజా మాసుద్దీన్, తిరుపతి ,యుగంధర్ మరియు విత్తనాల దాత రాకేష్ పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి గారు మాకు జీతాలు ఇవ్వండి

### తెలంగాణ ఆర్టీసీ కార్మికుల ఆకలి మంటలు

*ఏప్రిల్ 7, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

ముఖ్యమంత్రి గారు మాకు జీతాలు ఇప్పించండి అంటూ ఆర్టీసీ కార్మికులు తమ కడుపు మంటను వెళ్ళబుచుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 42 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులు ఉండగా కేవలం కొద్ది మంది డ్రైవర్లు, కండక్టర్లకు మాత్రమే మార్చి నెల జీతాలు ఇచ్చి మిగిలిన వారికి ఇవ్వకపోవడంతో తమ ఆకలిని పట్టించుకోండంటూ ముఖ్యమంత్రి కి తమ ఆవేదనను వెల్లిబుచ్చుతున్నారు. మెకానిక్ లకు, ఏడీసీలకు. సూపర్వైజర్లకు, డిపో మేనేజర్లకు, రీజినల్ మేనేజర్ లకు, ఆర్టీసీ ఆఫీసుల్లో పనిచేసే సిబ్బందికి అనేక మందికి నేటి వరకు జీతాలు ఇవ్వకపోవడంతో ప్రభుత్వంపై తమ నిరసనను వెలిబుచ్చుతున్నారు. వాస్తవంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలైన ఆరు పథకాల్లో మహాలక్ష్మి పథకం ( మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ) అమలు నాటికి నూరు శాతం అమలు చేస్తున్నామని అన్నారు. స్వయానా ముఖ్యమంత్రి గారు ఆర్టీసీకి ఎనిమిది వేల కోట్ల ఆదాయం వచ్చిందని అసెంబ్లీలో ప్రకటించారని ఆ లాభాల డబ్బు ఏమైందని ఎవరి దగ్గర ఉందని వారు ప్రశ్నిస్తున్నారు. ఆర్టీసీ లాభాల్లో ఉంటే మరి జీతాలు ఎందుకు ఇవ్వట్లేదని తమ ఆవేదనను వెలిబుచ్చుతున్నారు. ముఖ్యంగా ఈ నెల జీతాలు రాకపోవడంతో అనేకమంది బ్యాంకుల ద్వారా తీసుకున్న లోనుకు ఈఎంఐలు కట్టలేక పోవడం, అంతేకాక మార్చి నెలాఖరు కావడంతో చదువుకునే పిల్లల స్కూలు ఫీజులు, కాలేజీ ఫీజులు కట్టలేకపోవడం తో అనేకమంది కార్మికులు ప్రభుత్వంపై తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఆర్టీసీ కార్మికుల జీతాలు చెల్లించాలని తమ ఆకలి కేకలు ముఖ్యమంత్రి స్వయంగా పట్టించుకోవాలని, సంబంధిత మంత్రులకు ఆర్టీసీ యాజమాన్యానికి వెంటనే జీతాలు చెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

# పింగిళి మహిళా కళాశాలలో సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షలు :

**"విజయ వ్యూహాలు ఉజ్వల భవిష్యత్తు" అనే అంశంపై**

**అవగాహనా సదస్సు ప్రిన్సిపాల్ ప్రొ.బి.చంద్రమోళి**

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) ఏప్రిల్ 7:*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (ఎ), వడ్డేపల్లి, హనుమకొండ నందు కాంపిటీటివ్ సెల్ మరియు కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో "పోటీ పరీక్షలు మరియు కెరీర్ ఎంపికలు: విజయ వ్యూహాలు ఉజ్వల భవిష్యత్తు" అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఇందులో విష్ణు ఐఎఎస్ ఆధునిక గురుకుల యుపిఎస్సి ప్రేపరషన్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ విష్ణు వర్ధన్, పరిమిత వనరులతో అద్భుతమైన విజయాలు సాధించిన అల్ ఇండియా ర్యాంక్ సింగిల్ డిజిట్ ర్యాంక్ హోల్డర్ల యొక్క స్ఫూర్తిదాయక విజయగాథలను విద్యార్థులకు తెలియ జేశాడు. ఆయన ప్రసంగం విద్యార్థులను దృఢ సంకల్పంతో, ఏకాగ్రతతో తమ కలలను సాకారం చేసుకునేలా ప్రేరేపించింది. ప్రభుత్వ ఉద్యోగాలను ఎలా ఛేదించాలనే దానిపై సవివరమైన రూట్ మ్యాప్‌ను విద్యార్థులకు అందించారు. అతని మార్గదర్శకత్వం, వ్యూహాత్మక ప్రణాళిక, స్థిరమైన కృషి మరియు అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పింగిలి కళాశాలకు మద్దతుగా, విష్ణు కళాశాల లైబ్రరీకి విలువైన పుస్తకాలను ఉచితంగా అందించారు. రాబోయే స్కాలర్‌షిప్ పరీక్ష గురించి విష్ణు విద్యార్థులకు అవగాహన కల్పించారు, మెరిట్ అభ్యర్థికి 100!! ఉచిత కోచింగ్ ఇవ్వబడుతుందని వివరించారు.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. బి. చంద్రమోళి విద్యార్థులను ఉత్తమ అవకాశాలను అన్వేషించడానికి ప్రేరేపిస్తూ, విద్యార్థులకు అవసరమైన అధ్యయన సామగ్రిని అందిస్తామని అన్నారు. భవిష్యత్తులో తమ కళాశాల విద్యార్థినులకు విష్ణు వర్ధన్ విస్తృత సహకారం అందించాలని కోరారు. వీలైనంత త్వరగా కళాశాలలో సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు ఉచిత కోచింగ్ నిర్వహించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. వంద మందికి పైగా విద్యార్థులు ఈ సెమినార్‌లో చురుకుగా పాల్గొని సెషన్ ముగింపులో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పాల్గొన్న వారందరికీ వారి ప్రిపరేషన్ కోసం ఉచిత కరెంట్ అఫైర్స్ పిడిఎఫ్ ను ఉచితంగా అందిస్తానని చెప్పారు.క్యారియర్ గైడెన్స్ కన్వీనర్ జె. లకన్ సింగ్ ఈ అవకాశాన్ని వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రేరేపించారు. వైస్ ప్రిన్సిపాల్ జి. సుహాసిని విద్యార్థులనుప్రోత్స హించారు.మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ జి. రేణుక, కోకన్వీనర్ అవగాహన కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించారు.ఈ కార్యక్రమంలోఫ్యాకల్టీ సభ్యులు డా. బి. మహిత, కె. వైష్ణవి !! సిహెచ్. నవ్యభాను, బి.సంతోషి, లైబ్రేరియన్ యుగేందర్ తదితరులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు





# ఆర్టీసీ కార్మికుల అక్రమ అరెస్ట్ లను ప్రభుత్వ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ

*ఏప్రిల్ 7, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

తెలంగాణ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శాంతియ్నుతగా లేబర్ కమిషనర్ ఆఫీస్ వద్ద సమ్మె డేట్ ప్రకటించు కోవాడానికి వెళ్తున్న జాక్ నాయకులు పి. అప్పారావుతో పాటు మరికొందరిని ఖమ్మంలో అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ విధానానికి నిదర్శనం అని ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వం వెంటనే ఈ అక్రమ అరెస్ట్ చర్యలను మానుకోవాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా మెరుపు సమ్మె చేయవలసి వొస్తుందని జాక్ చైర్మన్ ఈదురు వెంకన్న, కో చైర్మన్ కె. హనుమంత్ ముదిరాజ్, వైస్ చైర్మన్ ఎం. థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి. మోలానా కో. కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి. యాదగిరి లు హెచ్చరించారు. అరచేతిని అడ్డు పెట్టి సూర్యకాంతిని ఆపలేరు.అరెస్టులు సాగించి ఆర్టీసీ ఉద్యమాన్ని ఆపలేరు కార్మికులారా ఇకనుండి కసిగా మన పోరాటం కొనసాగిద్దాం కార్మికోద్యమా చరిత్ర ను ఆర్టీసీ లో తిరుగరాద్దాం....

రెట్టింపు పట్టుదలతో కదిలిరండి....

కార్మిక ఐక్యతను చాటిచెప్పండి అంటూ సోమవారం లేబర్ కమిషనర్ ఆఫీస్ దగ్గర ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



# మే 6, అర్ధరాత్రి నుండి ఆర్టిసి సమ్మెఆర్టీసీ జేఏసీ పిలుపు

**సోమవారం లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడించిన ఆర్టీసీ జాక్**

**ప్రభుత్వం చర్చలకు రాకపోవడంతో సమ్మె డేట్ అనౌన్స్ చేసిన జేఏసీ**

*ఏప్రిల్ 7, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

మే 6 అర్ధరాత్రి నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడి బస్సులు అక్కడే ఆపి సమ్మె చేయబోతున్నట్లు ఆర్టిసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఈదురు వెంకన్న ఒక ప్రకటన లో తెలియజేశారు. తమ సమస్యల ను అనేక రూపాలలో ప్రభుత్వం దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లిన స్పందించడం లేదని తప్పనిసరి పరిస్థితుల్లో జనవరి 27న లేబర్ కమిషనర్ కు సమ్మె నోటీసు ఇచ్చామని, ప్రధాన డిమాండ్ లైన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, వెంటనే 2021 పి ఆర్ సి ని అమలు చేయటం, 2017 పిఆర్సి ఏరియర్స్ వెంటనే ఇవ్వాలని, ఆర్టీసీ కార్మికులకు పనిభారం తగ్గించాలని, కొత్త బస్సులు కొనాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, డిఎ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, కార్మికుల మీద యాజమాన్య వేధింపులు వెంటనే మానుకోవాలని తదితర అనేక డిమాండ్లతో నోటీసు ఇచ్చామని అన్నారు. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా కొంతకాలం ఆగమంటంతో తిరిగి మార్చిలో మరోసారి నోటీసు ఇచ్చామని అయినా కూడా లేబర్ కమిషనర్ వద్దకు ఆర్టీసీ అధికారులు చర్చలకు రాకపోవడంతో సోమవారం లేబర్ కమిషనర్ ముట్టడి చేశామని, తమ సమస్యల పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిరసనగా వచ్చేనెల మే 6 అర్ధరాత్రి నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలోకి వెళ్తున్నామని అన్నారు. వెంటనే చర్చలు జరపాలని లేనిపక్షంలో మే 6 అర్ధరాత్రి నుంచి సమ్మెకు వెళ్లడానికి నిర్ణయించామని జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ ఈదురు వెంకన్న ఒక ప్రకటనలో తెలియజేశారు. అందుకు తెలంగాణ ఆర్టీసీ కార్మికులు సిద్ధంగా ఉండాలని తమ సమ్మెకు ప్రజలు, ప్రజా సంఘాలు, వివిధ పార్టీలు తమకు పూర్తి మద్దతు తెలిపి సమ్మెను విజయవంతం చేయుటకు తోడ్పడాలని జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఈదురు వెంకన్న ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్ కే. హనుమంతు ముదిరాజ్, వైస్ చైర్మన్ ఎం. థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి మోలానా, కో కన్వీనర్లు యాదయ్య, సుద్దాల సురేష్. బి. యాదగిరి తదితరుల తోపాటు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కార్మికులు ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ఒంటిమామిడిపల్లి పాఠశాల ఆదర్శ నీయం

**రాష్ట్ర వ్యాప్త పాఠశాలు ఈ దిశగా వెళ్లేందుకు సీఎం దృష్టికి తీసుకెళ్తా**

**తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి**

*ఐనవోలు, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠ శాలలకు ఒంటిమామిడిపల్లి గ్రామ పాఠశాల ఆదర్శనీయమని తెలం గాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు.సోమ వారం మండలంలోని ఒంటిమామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలను రాష్ట్ర విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సందర్శించి పరిశీలించారు.వారి వెంట రంగారెడ్డి జిల్లా ఆరుట్ల గ్రామ పాఠశాల,మోడల్ స్కూల్ ఉ పాధ్యాయులు సందర్శించి తరగతి గదులను పర్యవేక్షి ంచారు.విద్యా ర్థులను పలు అంశాలలో విద్య కమిషన్ చైర్మన్ ప్రశ్నించి వారి ప్ర తిభ పాటవాలను మెచ్చుకున్నారు. ఉపాధ్యాయుల పనితీరు పట్ల సం తృప్తి వ్యక్తం చేశారు.తరగతిగదుల తో



పాటు ప్రీ ప్రైమరీ ప్లే టూల్స్, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, మినరల్ వాటర్ ప్లాంట్, సీసీ కె మెరాల పర్యవేక్షి ంచి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకులూరి మురళి మాట్లాడుతూ పాశాల అభివృద్ధి లో తల్లిదండ్రుల సహకారం, పాఠశాల పేరెంట్స్ కమిటీ పనితీరును కొనియాడారు.పాఠశాల ఇంత అభివృద్ధి దిశగా నడుస్తుందంటే పేరెంట్స్ కమిటీ కృషి చాలా ఉందని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల తో పాటు, తల్లిదండ్రులు ప్రైవేటు ఉపాధ్యా యులను నియమించుకుని స్టడీ హవర్స్ పెట్టుకోవడం చాలా ఆ దర్శనీయమని అన్నారు. ఒంటిమామిడిపల్లి పాఠశాల ను రోల్ మోడల్ గా తీసుకుని రాష్ట్రం లో ఉన్న అన్ని పాఠశాల లను ముందుకు తీసుకువెళ్లాలని, ము ఖ్యమంత్రి తెలుపుతానని అన్నా రు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ శ్రీమతి పద్మజ , ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్ , ఐనవోలు మండల విద్యా శాఖా ధికారి పులి ఆనందం బాలవికాస డైరెక్టర్ శౌరెడ్డి , తిరుపతి ,ఆరుట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రియ గారు,ఆరుట్ల ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు పాపిరెడ్డి గారు,ఆరుట్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మోహన్ గౌడ్ , ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు మంద సదానందం గారు, సీనియర్ ఉపాధ్యాయులు బిట్ల మురళి క్రిష్ణ , ఉపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ , అమ్మ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి సకీనా బీ, పేరెం ట్స్ కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్ , వై స్ చైర్మన్ గోనె రాజు గారు, పేరెంట్స్ కమిటీ సభ్యులు తాటికాయల ఆనందం , ఏసిరెడ్డి రవీందర్ , పాఠశాల అడ్వైజర్ మహమ్మద్ రఫీ , శీలీది మాజీ చైర్మన్ పొన్నాల రాజు,ఆరుట్ల పాఠశాలల తల్లి దం డ్రులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.

**జిల్లా ఫిషరీస్ చైర్మన్ ధారబోయిన ప్రణయ్ దీప్.**

**హన్మకొండ జిల్లా కల్లు గీత కార్మికుల చైర్మన్ బొమ్మ చంద్రమోళి గౌడ్.**

*శాయంపేట, ఏప్రిల్ 7, (ప్రభాతవార్త)*

కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని హన్మకొండ జిల్లా ఫిషరీస్ చైర్మన్ ధారబోయిన ప్రణయ్ దీప్, జిల్లా కల్లు గీత కార్మికుల చైర్మన్ బొమ్మ చంద్రమోళి గౌడ్ అన్నారు. టీపీసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ , హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు పశ్చిమ ఎమ్మెల్యే పశ్చిమ నాయిని రాజేందర్ రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండలంలోని కాట్రపల్లి సాధన పల్లి, రాజుపల్లి గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో కలిసి జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఇన్చార్జిగా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని ఏఐసీసీ ఆదేశాలమేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సీఎం సారూ వచ్చారు ... వెళ్ళారు...

-గత హామీలపై నోరు మెదపని ముఖ్యమంత్రి -సీఎం నోట పలకని భద్రాద్రి అభివృద్ధి
-పాకులాటకే పరిమితమైన ఎమ్మెల్యేల తీరు-భద్రాద్రిలో బాహుబలి కరకట్ట ఏమైంది ..?
-సీఎం పర్యటనను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైన ఎమ్మెల్యేలు
-భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లోని సమస్యలపై నివేదిక ఇచ్చారా ..?
-సరిహద్దు సమస్యలపై ఇచ్చిన హామీ ఏమైంది..? -దక్షిణ అయోధ్య అభివృద్ధిపై స్పష్టతేది ..?



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించడానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన ఇలా వచ్చారు ... అలా వెళ్ళారు అన్న చందంగా సాగింది. ముఖ్యమంత్రి ఆదివారం హైద్రాబాద్ నుంచి ప్రత్యేక హెలీకాప్టర్‌లో బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ఐటీసీ పీఎస్‌పీడీ ఆవరణంలోని హెల్‌ప్యాడ్ గ్రౌండ్‌కు చేరుకున్న సీఎంకు అధికారపార్టీకు చెందిన స్థానిక భద్రాచలం, పినపాక ఎమ్మెల్యే ఘనస్వాగతం పలికారు. బీపీఎల్ గెస్ట్‌హౌస్‌లో ముఖ్యమంత్రిని జిల్లామంత్రులతో కలిసి ముచ్చటించారు. స్వయాన ముఖ్యమంత్రి నుంచి 30 నిమిషాల సమయం లభించినా స్థానిక నియోజకవర్గాల్లో పాతుకుపోయిన సమస్యలపై కానీ, అభివృద్ధి పనులపై కానీ నివేదిక సమర్పించి కళ్యాణం అనంతరం ఒక ప్రకటన కూడా చేయించకపోవడం ఎమ్మెల్యే వైఫల్యమేనని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కనీసం భద్రాచలంలో ఎన్నికల సమ యంలో ముఖ్యమంత్రి నోటఇచ్చిన హామీలలో ప్రధానమైన బహుబలి కరకట్ట, సరిహద్దు సమస్యలు, అయోధ్య మాదిరి భద్రాద్రి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తానన్న హామీలపై స్పష్టత కానీ ఇప్పించడంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. రాష్ట్రంలోనే ప్రధానమైన మంత్రిత్వశాఖలు కలిగిన, అపార మైన అనుభవం కలిగిన ముగ్గురు మంత్రులు ఉండి కూడా ముఖ్య మం త్రి తో ఒక్క ప్రక టన కూడా చేయిం చకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ముఖ్యమంత్రి పర్యటన ఆధ్యాంతం ఇటు ఎమ్మెల్యే, ఇటు మంత్రులు కూడా వారి వ్యక్తిగత ఆరంభరాలకే ప్రాధాన్యత ఇచ్చారే తప్ప ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కానీ, రాష్ట్ర విభజన అనంతరం భద్రాద్రి ఉనికినే కోల్పోయిన సమస్యలపై కానీ, గత హామీల అమలుపై కానీ ఏ ఒక్కరు ప్రయత్నం చేసి ముఖ్యమంత్రి చేత ఒక స్పష్టమైన హామీని ఇప్పించలేకపోయారని ప్రతిపక్షాలు దుయ్యబడుతున్నాయి. వరదలువస్తే ఈరెండు



నియోజక వర్గాలకు భారీ స్థాయిలో ప్రభావితం అవుతాయి. ఇటీ వల కేవలం పోలవరం నిర్మాణంలో కాపర్‌డ్యాం నిర్మా ణానికే రెండు దఫాలు జలప్రళయం సృష్టిస్తే ఇంకా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి నిర్మాణం అయితే ఒక గోదావరి పరివాహక ప్రాంత ప్రజల పరిస్థితి ప్రశ్నా ర్థకం. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులుగా మారు తారు. ఇప్పటికే గోదావరి సమీప ప్రాంత ప్రజలు అరచే తిలో ప్రాణాలను పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్నారు. నేటి వరకు పోలవరం ముంపు వలన ఈ నియోజకవర్గాల్లో అనేక గ్రామాలు జలసమాధి కానున్నాయి. అట్టి గ్రామాల పురోగతిపై ఒక స్పష్టమైన కార్యాచరణ తయారు చేసి సీఎం దృష్టికి తీసుకెళ్తారని ప్రజలు ఆశించారు. భద్రాచలంలో ముంపు కాలనీ వాసులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ళులు ఏర్పాటుపై స్పష్ట మైన హామీ లభిస్తుందని ఆశించారు. కేవలం ఇప్పటి వరకు కేసీఆర్ హయాంలో కట్టిన డబుల్‌బెడ్‌రూంలను కేటాయించి చేతులు దులుపుకున్న దాఖలాలు కనిపి స్తున్నాయి. గతంలో భద్రాద్రి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన కలిగిన మంత్రి తుమ్మల సీఎం పర్యటనలో ముందుండి సీఎం దృష్టికి భద్రాద్రి వాసులు చాలా ఆశతో ఎదురుచూశారు. కానీ మంత్రి తుమ్మల సైతం పక్క జిల్లాల నుంచి రామయ్య కళ్యా ణాన్ని చూడడానికి వచ్చే మంత్రిలా ప్రవర్తించారే తప్ప ఇది నా ప్రాంతం భద్రాద్రిపై అభివృద్ధిపై తనకు ఆది నుంచి ప్రత్యేకమైన ముద్ర ఉంది... ఈ ప్రాంత సమ స్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సీఎంతో ప్రకటన చేపిస్తారని ఎదురుచూసిన ప్రజల చూపులు చూపులుగానే మిగిలిపోయాయి. మంత్రి తుమ్మల మునుపెన్నడూ ఈ విధంగా ప్రవర్తించ లేదని, దీని వెనుక ఆంతర్యం ఏమిటోనని.. ఉమ్మడి జిల్లాలోని మంత్రుల మధ్య ఆధిపత్యపోరే కారణమా అని జిల్లా వాసులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా సీఎం సారు పర్యటన కేవలం కళ్యాణ క్రతువుకే పరి మితం అవ్వడం ఈ ప్రాంత వాసుల ఆశలు అడియాశలు చేసినట్లు చేసిందని పలువురు పేర్కొంటున్నారు.



## కామ్రేడ్ జార్జిరెడ్డి వర్ధంతి సభలను విస్తృతంగా జరపాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**
ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నేత, పి.డి.ఎస్.యు. వ్యవస్థాపకులు, ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి కార్యక్రమాన్ని నేటి నుండి 14 వరకు అన్ని విద్యాసంస్థల్లో విస్తృతంగా నిర్వహించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు పిలుపునిచ్చారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు




పి.డి.ఎస్.యు. రాష్ట్ర కమిటీ ముద్రించిన కామ్రేడ్ జార్జిరెడ్డి 53 వర్ధంతి వాల్ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ కామ్రేడ్ జార్జి రెడ్డి జీనా హై తో మర్ నా సీఖో, కదం కదం ఫర్ లడ్‌నా సీఖో అనే రణనినాదాన్ని విద్యార్థి లోకానికి అందించి విద్యార్థుల్లో చైతన్య జ్వాలలు రగిలించాడని గుర్తు చేశాడు. విద్యార్థుల హక్కులు, శాస్త్రీయ విద్యాసాధన, సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయంగా తుదికంట పోరాడాడని తెలిపారు. కామ్రేడ్ జార్జిరెడ్డి విద్యార్థుల్లో ప్రగతిశీల భావాలు పెంపొందిస్తూ 1972 ఏప్రిల్ 14న ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్, ఏబీవీపీ లాంటి మతోన్మాద శక్తు లవిచ్చు కత్తుల భౌతిక దాడికి, గుండెలెదురొడ్డి పోరాడుతూ వీరమరణం పొందాడని గుర్తు చేశారు. నేడు కేంద్ర ప్రభుత్వం పాఠ్య పుస్తకాల్లో ప్రవేశపెడుతున్న అశాస్త్రీయ, మూఢత్వ, మతోన్మాద భావజాలాన్ని అడ్డుకునేందుకు విద్యార్థులంతా జార్జిరెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. గ్రేటర్ వరంగల్ కార్యదర్శి వినయ్, కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షులు పి.అనూష, గణేష్, సహాయ కార్యదర్శులు చందన, యాదగిరి, కోశాధికారి సంగీత, నాయకులు శ్రీజ,పెరియార్, హరికృష్ణ, మనోజ్, రమ్య , వినీల, నవ్య పాల్గొన్నారు.

## ఘనంగా మహనీయుల జయంతి సభ

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**
కాకతీయ యూనివర్సిటీ బిఎస్ఎఫ్ అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన కాకతీయ యూనివర్సిటీ సెనెట్‌హాల్ బహుజన మహనీయుల సభను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ విజయ్ కుమార్ పాల్గొని ముందుగా మహనీయుల చిత్రపటానికి పులామాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచమేధావి బాబాసాహెబ్ అంబెడ్కర్ జీవిత చరిత్ర చదువాల్సిన బాధ్యత ప్రస్తుత యువత మీద ఉన్నదని, ఈ దేశంలో రిజర్వేషన్ సిస్టమ్ కేవలం వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మాత్రమే ఏర్పాటు చేసారని, ఈ సమాజంలో మూడనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డా సంకినేని వెంకట్ ఇఫ్లూ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు పోరిక వికాస్ బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రీసెర్చ్ స్కాలర్ కళ్లేపల్లి ప్రశాంత్ బిఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు తాండ్ర శ్రీహిత. ధర్మేందర్ సూర్య, విశాల్, శివ, రాజేష్. రవి, శివ, పాల్గొన్నారు.



## యుజిసి సెవెంత్‌పే అమలు చేయాలని కేయులో ధర్నా

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**
విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరికీ అబ్జార్సన్ చేసి ఉద్యోగ భద్రత కల్పిస్తూ యుజిసి సెవెంత్ పే బేసిక్ ప్లస్ డీఏ ప్లేస్ హెచ్‌ఆర్‌ఏ 3శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని సోమవారం యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు ధర్నా కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు డాక్టర్ కర్ణాకర్‌రావు, డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 21ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము ముందుగా యూనివర్సిటీలో గత 26 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకి తగిన న్యాయం చేసిన తర్వాత మాత్రమే నోటిఫికేషన్ కు వెళ్లాలని కాంట్రాక్ట్ అధ్యాపకులు చేస్తున్న పోస్టులను వారికే ఉంచి మిగిలిన పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్‌కు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అద్యాపకులకు గత ఏడు సంవత్సరాల నుంచి వేతనాలు పెరగలేదు తక్షణమే వీరికి యూజీసీ సెవెంత్ పే బేసిక్ ప్లస్ డి ఎ ప్లస్ హెచ్‌ఆర్‌ఏ ఇస్తూ త్రీ పర్సెంట్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఆశీర్వాదం, డాక్టర్ సాధు రాజేష్, డాక్టర్ ఫిరోజ్ పాషా, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ ప్రణీతఖి డాక్టర్ నాగయ్య, చందూలాల్, డాక్టర్ సూర్య నారాయణ, డాక్టర్ సంగీత్ కుమార్, శశిధర్, డాక్టర్ ఉషా కిరణ్ మై, డాక్టర్ బ్లేస్సి ప్రియాంక,డాక్టర్ సాంబశివరావు, ప్రసాద్, డాక్టర్ సాయి డాక్టర్ కె మధుకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

